




# విజయభాను

45 వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శుక్రవారం 24-06-2022 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 237 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## మీ ప్రయాణం అద్భుతంగా ఉండేలా చూస్తాం

- అపాచీ పరిశ్రమతో 10 వేల మందికి ఉద్యోగాలు
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- ఏపీ ప్రభుత్వం తోడ్పాటు మరువలేనిది : టోనీ




తిరుపతి (విజయభాను న్యూస్) : సన్నీ ఆప్టోటిక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను ఏర్పేడు మండలం వికృతమాల గ్రామంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. మొబైల్ ఫోన్ కెమెరా లెన్స్‌ను సన్నీ ఆప్టోటెక్ తయారు చేస్తోంది. వివిధ రకాల మొబైల్ కంపెనీలకు కెమెరాలను ఆ సంస్థ సరఫరా చేయనుంది. రూ.254 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయగా, 3వేల మందికి ఉద్యోగ అవకాశం కలగనుంది. ఈ సందర్భంగా సీఎం జగన్ ప్రసంగించారు.సీఎం జగన్ ప్రసంగంలోని మాట్లాడుతూ ఈ క్లస్టర్‌లో మూడు ప్రాజెక్టులను ప్రారంభించాం. మరో రెండు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశాం. టీసీఎల్ యూనిట్‌ను ప్రారంభించాం. టీవీ ప్యానెళ్లు, మొబైల్ డిస్‌ప్లే ప్యానెళ్లు ఇక్కడ తయారుచేస్తారు. 3200 మందికి ఉపాధినిస్తున్నారు. ట్రయల్‌రన్స్‌కూడా జరుగుతున్నాయి. ఫాక్స్‌లింక్స్ అనే సంస్థ యూఎస్‌బీ కేబుళ్లు, సర్క్యూట్ బోర్డులను తయారు చేస్తోంది. ఫ్యాక్టరీని పూర్తిచేసింది. మరో 2వేల మందికి ఉపాధిని కల్పిస్తోంది. సన్నో ఒప్పోటెక్ సెల్‌ఫోన్లు కెమెరా లెన్స్‌లు తయారు చేస్తోంది. ఈ ఫ్యాక్టరీ కూడా పూర్తయ్యింది. 1200

తరువాయి 6లో..

## గతం కంటే భిన్నంగా పార్టీ బలోపేతం చేస్తాం

- అనకాపల్లి జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ప్లీనరీలు జయప్రదం చేయండి
- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాలి
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర



విశాఖపట్నం (విజయభాను న్యూస్): గతం కంటే భిన్నంగా పార్టీ అభివృద్ధిని, సంక్షేమ ఫలాల అమలును చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్లీనరీ సమావేశాలు జయప్రదం చేయవలసిందిగా మంత్రి కోరారు. ఈ విషయమై అనకాపల్లి జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఉన్నా రాజన్నదొర విశాఖపట్నం ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో జరుగుతున్న అన్ని నియోజకవర్గాలలో నిర్వహిస్తున్న ప్లీనరీలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలని ఆ దిశగా పార్టీ శ్రేణులలంతా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో

చోడవరం ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు కరణం ధర్మశ్రీ, అనకాపల్లి జిల్లా ప్లీనరీ జిల్లా పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, ఎమ్మెల్యే అదీప్ రాజ్, విశాఖ జిల్లా పరిశీలకులు సూర్యనారాయణ రాజు, పెందుర్తి నియోజకవర్గ ప్లీనరీ పరిశీలకులు చింతకాయల సన్యాసి పాత్రుడు, మాడుగుల కోటాను రాము, ఎలమంచిలి పరిశీలకులు ఏడువాక సత్యారావు, పాయకరావుపేట పరిశీలకులు దంతులూరి దిలీప్ కుమార్ తదితరులు.

## మండలానికి 2 జూనియర్ కాలేజీలు



**అమరావతి :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ప్రతి మండలంలో రెండు చొప్పున ప్రభుత్వ జూనియర్ కాలేజీలను అందుబాటులోకి తెస్తున్నట్లు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. రాష్ట్రంలో 679 మండలాలు ఉండగా 1,358 ఇంటర్ కాలేజీలు ఏర్పాటు కానున్నాయి. ప్రస్తుతం 474 జూనియర్ కాలేజీలు న్నాయని, మిగతా 884 కళాశాలల్లో కూడా తరగతులు ఈ ఏడాదే కొత్త విద్యాసంవత్సరం నుంచి ప్రారంభిస్తామని బొత్స వెల్లడించారు. టెన్త్ పాసైన విద్యార్థులు ఇంటర్‌లో చేరేందుకు వీలుగా ఆయా మండలాల్లో రెండేసి హైస్కూళ్లలో ఇంటర్ తరగతులు (10 ం 2) ప్రారంభిస్తారు. వీటిలో ఒకటి కో ఎడ్యుకేషన్ కాలేజీ కాగా రెండోది ప్రత్యేకంగా బాలికల కోసమే

తరువాయి 2లో..

## విశాఖకే కార్యనిర్వాహక రాజధాని

- ఎగ్జిక్యూటివ్ కేపిటల్‌ను అడ్డుకునే సత్తా చంద్రబాబుకే కాదు ఎవరికి లేదు
- రాష్ట్రపతి ఎన్నికల్లో ఏ అభ్యర్థికి మద్దతు ఇవ్వలన్న దానిపై సిఎం నిర్ణయం తీసుకుంటారు
- బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఆర్థికంగా అభివృద్ధి చెందే ఏ కార్యక్రమాన్నైనా వైఎస్సార్‌సీపీ సమర్థిస్తుంది
- అయ్యన్నపాత్రుడు చెరువు కాలువను ఆక్రమించుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది
- శ్రీపోలమాంబ, భూలోకమాంబ, క్రొత్తమాంబ అమ్మావార్ల ఆలయ పనులు పరిశీలిన



విశాఖపట్నం (విజయభాను న్యూస్): ఎవరు అవునన్నా, ఎవరు కాదన్నా రాష్టానికి విశాఖపట్నం కార్యనిర్వాహక రాజధాని (ఎగ్జిక్యూటివ్ కేపిటల్) అవుతుందని వైఎస్ఆర్ సిపి జాతీయ కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయి అన్నారు. విశాఖ నగరం కొత్త జాలరిపేటలో నూతనంగా నిర్మాణం చేపట్టిన మత్స్యకారుల ఆరాధ్య దేవతలు శ్రీ పోలమాంబ, భూలోకమాంబ, క్రొత్తమాంబ అమ్మావార్ల ఆలయ పనులను గురువారం విజయసాయి రెడ్డి పరిశీలించారు. అనంతరం అక్కడున్న శ్రీ శ్రీ శ్రీ గంగా సమేత వైశాఖేశ్వర అమ్మ వారికి సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో మత్స్యకార సోదరులు నిర్మాణం చేపట్టాలని కోరినట్లు తెలిపారు. వారి విజ్ఞప్తి మేరకు సీఎం ఆదేశాల అనుసారం దేవాలయాల నిర్మాణం చేపట్టినట్టు ఆయన వెల్లడించారు. హిందూ సాంప్రదాయం అద్దం పట్టేలా తమిళనాడు శిల్పాలతో ఈ ఆలయం నిర్మించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ ఆలయానికి సంబందించిన రిటైనింగ్ వాల్ పూర్తయిన తరువాత ఆలయ నిర్మాణం ప్రారంభం అవు తుందని చెప్పారు. ఇక్కడ వేల సంవత్సరాలు తరబడి దేవతామూర్తులు పూజలు అందుకోవాలన్నదే సీఎం జగన్ ఉద్దేశ్యమని పెర్కొన్నారు.దీనిని సిమెంట్

తరువాయి 2లో..

## 1 నుంచి ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వ పే స్కేల్

**అమరావతి, :** ప్రజా రవాణా విభాగం (ఆర్టీసీ) ఉద్యోగులు 52 వేల మంది జీవితాల్లో నూతన అధ్యాయమిది. జూలై 1 నుంచి ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వ పే స్కేల్ ప్రకారం జీతాలు అందుకోనున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాను ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీని 2020 జనవరి 1న ప్రభుత్వంలో విలీనం చేస్తూ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. అప్పటి నుంచి ఆర్టీసీ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వమే జీతాలు చెల్లిస్తోంది. ఇప్పటివరకు కార్పొరేషన్ పే స్కేల్ ప్రకారం జీతాలు చెల్లించింది. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆర్టీసీ ఉద్యోగులకు కేడర్ నిర్ధారణను ప్రభుత్వం ఇటీవల పూర్తిచేసింది. ఆమేరకు నూతన పే స్కేల్‌ను కూడా

తరువాయి 2లో..






## జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్ష పథకాన్ని వేగవంతం చేయాలి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జగనన్న శాశ్వత భూహక్కు, మరియు భూ రక్ష ( రి సర్వే) పథకాన్ని వేగవంతం చేయాలని భూపరిపాలన శాఖ సెక్రెటరీ అహ్మద్ బాబు జిల్లా కలక్టర్ల ను ఆదేశించారు. జగనన్న శాశ్వత భూహక్కు, మరియు భూ రక్ష ( రి సర్వే), జగనన్న ఇంటి స్థలాల పంపిణీ , జగనన్న ఇళ్లు రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలగు అంశాలపై వివిధ జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో, విజయవాడ నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సంధర్భంగా భూ పరిపాలన కార్యదర్శి మాట్లాడుతూ ఒక నెల రోజులలో జగనన్న ఇంటి స్థలాల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇళ్ల స్థలాల పంపిణీ కి భూమి కొరత ఉన్నట్లైతే కొనుగోలు చేయుటకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అదేవిధంగా ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ సచివాలయాల ద్వారా చాలా

తరువాయి 2లో..

# ఎవరికి అప్పగించిన బాధ్యతలను వారు నిర్వర్తించాలి

**- ఏర్పాట్లలో లోపాలు ఉండరాదు - రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు**




శ్రీకాకుళం : జిల్లా కలెక్టర్ ఏ అధికారికి అప్పగించిన బాధ్యతలను వారు తప్పనిసరిగా నిర్వర్తించాలని రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్లు శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు. జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 27వ తేదీన పర్యటన సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జిల్లా ఎస్పీ జి.ఆర్. రాధిక, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. విజయ సునీతతో కలసి ఏర్పాట్లు పై ఆయన అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏర్పాట్లలో జిల్లా కలెక్టర్ అధికారులతో ఇప్పటికే సమీక్షించారని, ఏర్పాట్లలో లోపాలు లేకుండా చూడాలన్నారు. పాఠశాలలు బాగు చేయడం దగ్గర నుండి విద్యార్థులకు యూనీఫారం, బ్యాగ్స్, నోట్సులు, టెక్స్ట్ బుక్స్, తదితరమైనవి ఉన్నట్లు వివరించారు. అమ్మ ఒడి కార్యక్రమాన్ని విజయవంతం కావాలని పిలుపునిచ్చారు. సమావేశానికి ఉన్నత పాఠశాలలో విద్యార్థులను తీసుకురావాలని డిఇఓ ను మంత్రి ఆదేశించారు. నియోజకవర్గాల వారీగా విద్యార్థులను, లబ్ధిదారులను తరలించాలని ఆయన సూచించారు. ఆయా గ్రామాల నుండి తీసుకురానున్న విద్యార్థులు ఏ ఏ బస్సులలో రావాలో ఆయా వివరాలను డిటిసి తెలియజేయాలని ఆయన ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పై మంత్రికి వివరిస్తూ హెలీప్యాడ్ లో బార్ కేడ్స్, టెంట్లు ఏర్పాటు చేయాలని ఎస్ ఇ ని ఆదేశించారు. ప్రోటోకాల్, పాస్ లు జారీని ఆర్డీవో, పిఎ సిస్టమ్ ఏర్పాట్లలో సమస్యలు లేకుండా చూడాలని ఐ అండ్ పిఆర్ డిఐపిఆర్ ను, రక్త గ్రూపు, మెడికల్ పాయింట్లు సిద్ధం చేసుకోవాలని డిఎంహెచ్ఓ ని ఆదేశించారు. కోడి రామమూర్తి మైదానానికి ఉదయం 10.30 కే చేరుకోవాలన్నారు. ముఖ్యమంత్రి కార్యక్రమానికి ముందు సాంస్కృతిక కార్యక్రమాలు డిఈఓ డిపిఆర్ఓ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నియోజక వర్గాల వారీగ విద్యార్థులు, లబ్ధిదారులను తరలించేందుకు డిఈఓ, ఆర్టిసి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ రాధిక మంత్రికి వివరించారు. పార్కింగ్ 80 అడుగుల రోడ్డు వద్ద గల గ్రౌండ్, ఆర్ట్స్ కళాశాల మైదానంలోను ఉంటుందని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ ఓబులేసు మాట్లాడుతూ హెలీప్యాడ్ వద్ద శానిటేషన్, రహదారులు మరమ్మత్తు పనులు, నీటి సరఫరా, తదితరమైనవి చూస్తున్నట్లు వివరించారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. రాజేశ్వరి, ఇరిగేషన్ ఎస్ఇ డి. తిరుమలరావు, అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, ఆర్డీఓ బి. శాంతి, ఆర్ అండ్ బి ఎస్ ఇ కాంతిమతి, డిఆర్డిఎ పిడి శాంతి శ్రీ, జిల్లా విద్యాశాఖాధికారి పగడాలు, ఎస్ఎస్ఎ పిఓ జయ ప్రకాష్, మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, జిల్లా పౌర సరఫరాల అధికారులు జయంతి, వెంకటరమణ, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఇ ప్రసాదరావు, జిల్లా ఆహార తనిఖీ నియంత్రణాధికారి వెంకటరత్నం, డిఎస్పీ మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల పేరుతో పథకాలు కట్

**తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గోడి అరుణ**



విశాఖపట్నం (విజయభాను న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు పేరిట ప్రజలను మోసం చేస్తున్నారని తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గోడి అరుణ ధ్వజమెత్తారు. ఎంతో అర్భాటంగా ప్రకటించి అమలు చేస్తున్న పథకాలను అనర్హుల పేరిట భారీ కోతలు విధిస్తున్నారని చెప్పారు.

అమ్మవడి పథకం కోసం ఎంతో ఆశతో ఎదురు చూస్తున్న తల్లులకు షాక్ ఇచ్చారన్నారు ఎన్నికల ముందు అందరికీ అమ్మఒడి అని అధికారంలోకి రాగానే కొందరికే అంటూ మోసం చేశారని నిబంధనల పేరుతో లక్షలమందికి కోత విధించారని విమర్శించారు. ముస్లిం మహిళలకు ప్రయోజనం కల్గించే దుల్హన్ పథకాన్ని వైసిపీ ప్రభుత్వం నిలిపివేయడం విచారకరమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఈ పథకం క్రింద

ముస్లిం యువతుల వివాహానికి రూ.50 వేలు ఇచ్చేదని గుర్తు చేశారు. దుల్హన్ పథకం ఆర్థిక సాయాన్ని రూ.లక్షకు పెంచుతామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన జగన్ మోహన్ రెడ్డి ఈ పథకాన్ని ఎత్తి వేయడం దురదృష్టకరమన్నారు. వంటరి మహిళలకు వయో పరిమితి పెంచి కోతలు విధించారన్నారు.. కుటుంబ సభ్యులను పట్టించుకొని వారికి ఒంటరి మహిళలు బాధలు ఏమి అర్థం అవుతాయిని ప్రశ్నిం చారు. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల లో టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారని చంద్రబాబు నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పడానికి ఇదే నిదర్శనం అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని చెప్పారు

# మండలానికి 2 జూనియర్ కాలేజీలు

నిర్వహించనున్నారు. బుధవారం విజ యవాడలో ఇంటర్ ఫలితాల విడుదల సందర్భంగా మంత్రి బొత్స మీడియాతో మాట్లాడారు. ప్రైవేట్ కాలేజీల కంటే మిన్నగా.. జూనియర్ కాలేజీలలో కొన్నిటిని బాలికల కళాశాలలుగా మార్పు చేస్తున్నందున 25 చోట్ల సమస్యలు తలెత్తుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వాటిని పరిశీలించి అవసరమైన మార్పులు చేస్తామని బొత్స వెల్లడించారు. ప్రైవేట్ కాలేజీల కంటే మిన్నగా మంచి సదుపాయాలతో పాటు ఉత్తమ బోధన అందేలా చర్యలు చేపడుతున్నామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ కాలేజీల్లో చేర్చి అధిక ఫీజుల భారంతో ఒత్తిడికి గురి కాకుండా ప్రభుత్వ కళాశాలల్లోనే చేర్చాలని సూచించారు. విద్యారంగాన్ని అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి జగన్ విప్లవాత్మక సంస్కరణలు చేపట్టారని బొత్స పేర్కొన్నారు. మనబడి నాడు-నేడు, జగనన్న విద్యాకానుక, విద్యాదీవెన తదితర కార్యక్రమాలతో విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా ఫౌండేషన్, ఫౌండేషన్ ప్లస్, ప్రీ హైస్కూల్, హై స్కూల్, హైస్కూల్ ప్లస్ లాంటి కొత్త విధానంతో పాఠశాల విద్యను పరిపుష్టం చేసే చర్యలు తీసుకున్నారని చెప్పారు. ప్రపంచంలో అందరికన్నా మిన్నగా మన విద్యార్థులు ప్రత్యేక గుర్తింపు సాధించాలనేది సీఎం ఆకాంక్ష అన్నారు. బైజూస్‌పై బాబు ఆరోపణలు అర్థరహితం

మన విద్యార్థులను అత్యుత్తమ రీతిలో తీర్చిదిద్దేందుకు సీఎం జగన్ తపిస్తుంటే విపక్ష నేత చంద్రబాబు మాత్రం ఓర్వలేనితనంతో అర్థరహిత ఆరోపణలు చేస్తున్నారని మంత్రి బొత్స మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం, సీబీఎస్ఈ విధానం, ఫౌండేషన్ నుంచి ప్లస్ 2 వరకు విద్యార్థులకు ఉత్తమ బోధన అందేలా సీఎం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు.

# అక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను అందుబాటులోనికి తీసుకురండి

**- జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ**




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ఆధునీకరించి త్వరితగతిన ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ ఇంజినీరింగు అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన మూడవ జోన్ ఆర్.కె. బీచ్ వద్ద ఉన్న అక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను జివిఎంసి అదనపు కమిషనర్ వై. శ్రీనివాస రావు, ఇంజినీరింగ్ అధికారులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ గైడ్ లైన్స్ ను అనుసరించి కోవిడ్ నియమ నిబంధనల వలన గత కొంత కాలంగా అక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను మూసివేయడమైనదని, కేంద్ర ప్రభుత్వం గత నెలలో కోవిడ్ నియమావళిని పూర్తి వేయడం వలన అక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను తెరవాలనే ఉద్దేశ్యంతో మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. స్విమ్మింగ్ పూల్ పిల్లర్స్, టైల్స్, పైపు లైను మార్పు, పగిలిన గోడలకు మరమ్మత్తులు ఆకర్షణీయమైన రంగులతో పూర్వ వైభవం తెచ్చి నెల రోజులలో ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఇంజినీరింగు అధికారులను ఆదేశించారు. జిల్లా, రాష్ట్ర స్థాయే కాకుండా అంతర్జాతీయ ప్రమాణాలు ఉన్న కాంప్లెక్స్ ను మరింత సుందరంగా తయారుచేయాలని స్పోర్ట్స్ కాంప్లెక్స్ చుట్టు ప్రక్కల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని పి.ఎల్. బీసి అధికారులను ఆదేశించారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్వహణ, కోచ్ ల వివరాలు, గతంలో చలానా కట్టే విధానం, మైంటనన్స్, రాష్ట్ర, జిల్లా స్థాయిలో జరుగు స్విమ్మింగ్ పూల్ పోటీల నిర్వహణ తదితర వివరాలను అదనపు కమిషనర్ ను అడిగి తెలుసుకొని, ప్రతి రోజు ఇక్కడ జరిగే పనులు వివరాలు అందించాలని ఇంజినీరింగు అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, పర్యవేక్షక ఇంజినీరు కెవిఎన్ రవి, కార్యనిర్వాహక ఇంజినీరు (వాటర్ సప్లై) సుధాకర్, సహాయక ఇంజినీరు విల్సన్, ఎఎంఓహెచ్ డాక్టర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి

# విశాఖకే కార్యనిర్వాహక రాజధాని



తో కాకుండా గ్రానైట్ రాయితో నిర్మించనున్నట్టు చెప్పారు.ఈ ఆలయ నిర్మాణానికి ఆరు నెలల నుంచి తొమ్మిది నెలలు పట్టే అవకాశం ఉందని వెల్లండించారు. అలాగే సింహాచలం దేవస్థానం చట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎంపి లాండ్స్, సిఎస్ ఆర్ నిధుల నుంచి,వివిధ కంపెనీల నుంచి నిధులు సమకూర్చి త్వరలో టెండర్లు కూడా పలవడం జరుగుతుందన్న ఆయన ఈ వాల్ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని వెల్లడించారు. రాష్ట్రపతి ఎన్నికల్లో ఏ అభ్యర్థికి మద్దతు ఇస్తారని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ, పార్టీ అధ్యక్షులు దీనిపై నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారు. దేశంలో అణగారిన వెనుకబడిన కులాలు ఏమైనా ఉన్నాయి అంటే అది కేవలం ఎస్సీ ఎస్టీలు మాత్రమే నని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాల వారిని మిగిలిన కులాల తో సమానంగా అభివృద్ధి చేసేందుకు చేపట్టిన ఏ కార్యక్రమమైనా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమర్థిస్తుందని తెలిపారు.దేశంలో నదులు,కాలువలు ప్రజలకు ఉపయోగపడే ఏ భూమినైన అక్రమించుకునే హక్కు ఎవరికి లేదన్నారు. అయ్యన్నపాత్రుడు కాలువను ఆక్రమించుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తోందన్నారు.తాత్కాలికంగా కోర్టు స్టే ఇచ్చి వుండవచ్చునని తెలిపారు. దీనిపై సంబంధిత అధికారులు పూర్తి వివరాలను పరిశీలించిన తరువాత ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని స్పష్టం చేశారు. ఎవరు అడ్డుకున్నా...ఎవరు అవునన్నా, కాదన్నా ఏపీకి విశాఖపట్నం కార్యనిర్వాహక రాజధాని(ఎగ్జిక్యూటివ్ కేపిటల్) అవుతుందని ఆయన స్పష్టం చేశారు.

ఎగ్జిక్యూటివ్ కేపిటల్‌ను అడ్డుకునే సత్తా చంద్రబాబుకే కాదు ఎవ్వరికి లేదని వెల్లడించారు. చంద్రబాబు తలకిందులుగా తపస్సు చేసిన విశాఖ రాజధానిగా ఆపడం సాధ్యం కాదని చెప్పారు.

రాజ్య సభ సభ్యునిగా గతంలో మాదిరిగానే విశాఖ నగరానికే నిధులను ఖర్చు చేయ్యనున్నట్టు ఆయన స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి మేయర్ వెంకట హరికుమారి,ఎమ్మెల్సీలు వంశి కృష్ణ యాదవ్,వరుదు కాళ్యాణి, విశాఖ రీజియన్ పెట్రో కారిడార్ చైర్మన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, కార్పొరేటర్లు సాదిక్,ఊరుకుటి నారాయణ,అప్పన్న ధర్మ కర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీను బాబు పాల్గొన్నారు.

## జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్ష (రిసర్వే) పథకాన్ని వేగవంతం చేయాలి

సులభతరం చేయడమైనదని పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రజలకు ఎటువంటి వివాదాలకు తావు లేకుండా ఇంటి పట్టాలపై అధికారులు సంతకం చేసి , పూర్తి స్థాయిలో అప్లోడ్ చేయాలని తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కే.ఎస్. విశ్వనాథన్ , డి ఆర్ ఓ శ్రీనివాస మూర్తి, సర్వే విభాగం సహాయ సంచాలకులు ఆర్.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 1 నుంచి ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వ పే స్కేల్

ప్రకటించింది. జూలై 1 నుంచి కొత్త జీతాలు చెల్లిస్తామని తెలిపింది. నిర్ధారించిన కేడర్‌కు అనుగుణంగా ఉద్యోగుల జీతాలు, ఇతర భత్యాలను ఉన్నతాధికారులు నిర్ణయించారు. జీతాల చెల్లింపు విధానంపై జిల్లాలు, డిపోలవారీగా ఉద్యోగులకు అవగాహన కల్పించారు. పే స్లిప్‌ల తయారీ, ఇతర లాంఛనాలను పూర్తి చేశారు. తాజా పీఆర్సీ మేరకు ఏడాది కాలానికి ఫిట్‌మెంట్‌ను నిర్ణయించి అమలు చేయనున్నారు. దాంతో ఆర్టీసీ ఉద్యోగులకు గరిష్టంగా ప్రయోజనం చేకూరుతుంది. ప్రధానంగా అత్యధిక సంఖ్యలో ఉన్న డ్రైవర్లు, కండక్టర్లు, సాధారణ, కిందిస్థాయి సిబ్బందికి ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని ఆర్టీసీ వర్గాలు చెబుతున్నాయి.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరుకై విజయసాయిరెడ్డి హామీ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టు లందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి సంసిద్ధంగా ఉన్నారని వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి చెప్పారు గురువారం ఉదయం విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ సమీపంలోని ఒక ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందు కువచ్చిన విజయసాయిరెడ్డిని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ మహా విశాఖ నగర శాఖ అధ్యక్షులు పోతుమహంతి నారాయణ్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ విశాఖ నగర శాఖ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావులు కలిసి జర్నలిస్టులు పడుతున్న ఇబ్బందులను వివరిం చారు. ముఖ్యంగా అల్పాదాయ వర్గాల మాదిరిగానే ప్రభుత్వం ప్రతీ జర్నలిస్టుకు కనీసం మూడు సెంట్ల స్థలం ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను పలు ప్రైవేటు ఆసుపత్రులు అనుమతించ నందున ముఖ్యమంత్రి సహాయనిధి నుండి తగు ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా ఆరోగ్య బీమా సదుపాయం కల్పించాలని అదేవిధంగా పొరుగు రాష్ట్రాల మాదిరిగానే జర్నలిస్టులకు పింఛను పథకం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. వృత్తిపరంగా జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని ఇందుకు సంబంధించి ఆటాక్స్ కమిటీలను నియమించాలని పేర్కొన్నారు. ఇందుకు విజయసాయిరెడ్డి సానుకూలంగా స్పందించి ప్రతి జర్నలిస్టుకు న్యాయం చేయాలన్నదే ముఖ్యమంత్రి జగన్మో హన్రెడ్డి ఆలోచనని ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు ఈ సందర్భంగా విజయసాయిరెడ్డిని ఘనంగా సత్కరించారు.


**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

| S.No | Tender Notice No. | No of Works | Value of Works | Downloading starting | Closing Date | Cell No |
|---|---|---|---|---|---|---|
| 1 | T.N.No.20/2022-23/EE-V(A)/DB, Dt:22-06-2022 | 2 Nos | Rs.6.58 Lakhs | 22-06-2022 | 27-06-2022 & 30-06-2022 | 9948078507 |
| 2 | T.N.No.21/2022-23/SE(W-III)/EE-V(A)/DB, Dt:23-06-2022 | 5 Nos | Rs.93.04 Lakhs | 23-06-2022 | 01-07-2022 & 08-07-2022 | 9948078507 |
| 3 | SH.T.N.No.12/2022-23/EE(Elec), Dt:23-06-2022 | 1 No | Rs.16.68 Lakhs | 24-06-2022 | 01-07-2022 | 9948078504 |

Note: Further details at http://www.tender.apeprocurement.gov.in For Commissioner

# ఇంటర్ లో బాలికల హవా శుభ పరిణామం

## నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్



అనకాపల్లి జిల్లా (నర్సీపట్నం), (విజయభాను న్యూస్): నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డు నూకాలమ్మ వీధి లో నివాసం ఉంటున్న సుర్ల ప్రణతిశ్రీ అనే అమ్మాయి ఇంటర్ మొదటి సంవత్సరం లో అత్యధిక స్కోరు 431/440 సాధించి నందుకు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ఆమెను సాదరంగా సత్కరిం చారు. ఈమె విశాఖపట్నం లో గల ఆర్ తాళ్ళవలస వద్ద తిరుమల కాలేజీ లో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు. ఈమె తల్లి రజిని హెల్త్ సూపర్వైజర్ గా పని చేస్తున్నారు. తండ్రి సుర్ల రామమూర్తి వ్యాపారం చేస్తున్నారు. 440 మార్కులకు గాను 431 మార్కులు సాధించింది అని ఎమ్మెల్యే అన్నారు. ఈ ఏడాది అత్యధిక బాలికలే స్కోరు సాధించడం పట్ల ఆయన మరింత ఆనందాన్ని వ్యక్తం చేశారు. కరోనా సమయంలో ఆన్లైన్ క్లాసులు, తర్వాత ఆఫ్ లైన్ క్లాసులు రెండు కూడా చాలా ఉపయోగపడ్డాయని మరియు ప్రభుత్వం చదువుకు ఇస్తున్న ప్రాధాన్యతకై ఎంతో రుణపడి ఉంటామని తల్లిదండ్రులు మరియు బాలిక ప్రణతిశ్రీ తెలియజేశారు. వీరికి చైర్ పర్సన్ ఆదిలక్ష్మి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసారు.ప్రణతీశ్రీ తమ్ముడు జయదీప్ ఆనందం అమితమయ్యింది.

# అభిజిత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



అచ్యుతాపురం (విజయభాను న్యూస్ ) : అభిజిత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు జీ. కోటేశ్వరరావు, రొంగలి రాము, మండల కార్యదర్శి కె సోమునాయుడు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సెజ్ లో గల అభిజిత్ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో మెరుపు సమ్మెలోకి దిగి కంపినీ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. 40% జీతాలు పెంచాలని, డస్ట్, హీట్ అలెవెన్సు, 3 ఏళ్ల సర్వీస్ ఉన్న వుద్యోగులను పర్మినెంట్ చేయాలని, మహిళా కార్మికులకు సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్లపై ఆందో ళన చేపట్టారు. యాజమాన్యం వెంటనే స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు.కాగా ఎటు వంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండ సీఐ, ఎస్ఐ, పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# విసిసిఐ మహిళా విభాగం అధ్యక్షురాలు గా జీజా వల్సరాజ్ ఎన్నిక



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖపట్నంలోని పార్క్ హెూటల్లో నేడు వీసీసీఐ మహిళా విభాగం 4వ వార్షిక జనరల్బాడీ సమావేశం జరిగింది.విసిసిఐ, మహిళా విభాగం గత సంవత్సరం చేసిన కృషిని పదవీ విరమణ చేసిన అధ్యక్షురాలు డా. హేమ యడవల్లి, గౌరవ కార్యదర్శి శ్రీమతి సంధ్యా గోడే, కోశాధికారి శ్రీమతి వాణి కంచర్ల వివరించారు. డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ మరియు నేచురల్ లివింగ్ ఎక్స్పో, సెమినార్ అయిన ఇగ్నైట్ మునుపటి సంవత్సరంలోని కొన్ని ముఖ్యాంశాలు. ఈ రెండు ఈవెంట్లు ఘనవిజయం సాధించాయని విశాఖపట్నం ప్రజల నుండి మంచి ఆదరణ పొందాయని అన్నారు.వీసీసీఐ పేరెంట్ బాడీ ప్రెసిడెంట్, గౌరవ కార్యదర్శి వీరమోహన్, కోశాధికారి రవి గోడే, వీసీసీఐ యూత్ వింగ్ ప్రెసిడెంట్ విలియమ్స్, ప్రత్యేక ఆహ్వానితులు దివ్య అభిలాష్, కస్టమ్స్ అదనపు కమిషనర్ శ్రీమతి ఆర్తి సక్సేనా స్వాగతం పలికారు. వీసీసీఐ మహిళా విభాగం అధ్యక్షురాలిగా జీజా వల్సరాజ్, ఉపాధ్యక్షురాలిగా సంధ్యా గోడె, గౌరవ కార్యదర్శిగా అనిల నార్ల, కోశాధికారిగా కవితా ఖర, తక్షణ పాస్ట్ చైర్గా డాక్టర్ హేమ యడవల్లి నియమితులయ్యారు.వీసిసిఐ అధ్యక్షులు శ్రీమతి జీజా వల్సరాజ్, ట్రాఫిక్ క్రమశిక్షణ అవగాహనపై విశాఖపట్నంలోని పాఠశాలలు మరియు కళాశాలల్లో ట్రాఫిక్ క్రమశిక్షణపై అవగాహన కల్పించేందుకు వీసీసీఐ, మహిళా విభాగం సభ్యులు సెషన్లను నిర్వహించనున్నారు. అత్యంత విజయవంతమైన నేచురల్ లివింగ్ ఎక్స్పో ఇప్పుడు జనాదరణ పొందిన డిమాండ్ ఆధారంగా సంవత్సరానికి రెండుసార్లు నిర్వహించబడుతుంది అన్నారు.

# వివేకానంద అనాధ ఆశ్రమంలో సేవా సంస్థ కార్యక్రమాలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : పాత నగరంలో ఉన్న.. వివేకానంద అనాధ ఆశ్రమంలో..రౌండ్ టేబుల్ 356 సేవా సంస్థ సేవాకార్యక్రమాలు చేపట్టింది. చిన్నారి సౌజన్య జన్మదినోత్సవం సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు సేవా సంస్థ ప్రతినిధులు మక్సూద్ అహ్మద్, రాజశేఖర్ తదితరులు ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న అనాధలకు ఘనంగా అన్నదానం నిర్వహించారు. అనాధ ఆశ్రమంలో జన్మదినోత్సవ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు.. వివేకానంద అనాధ ఆశ్రమంలో తరచూ సేవా కార్యక్రమాలు చేపడుతూ.. అనాధల పట్ల దయ చూపుతూ, వారితో ఎంతో ఆత్మీయంగా ఉంటున్నవివేకానంద సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు కొనియాడారు..

## జనసంఘ్ వ్యవస్థాపకుడు

# డాక్టర్ 'శ్యాం ప్రసాద్ ముఖర్జీ' వర్ధంతి

ఆనందపురం(విజయభాను న్యూస్): ఆనందపురం మండలం వెల్లంకి శ్రీ శుభ బలరాం నిలయం లో జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్.' శ్యాం ప్రసాద్ ముఖర్జీ' వర్ధంతి సందర్భంగా బిజేపి కిసాన్ మోర్చా ఉత్తరాంధ్ర సోషల్ మీడియా కన్వీనర్ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్, ఆధ్వర్యంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బిజేపి కార్యకర్తలకు ప్రధాన మంత్రి,ఈ- శ్రమ్ కార్డులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజేపి ఆనందపురం మండల పార్టీ అధ్యక్షులు మీసాల రాము నాయుడు,బిజేపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, మాట్లాడుతూస్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జాతీయవాద ఆలోచనను ప్రోత్సహించి, జాతీయ సమైక్యత కోసం పట్టుదలతో పని చేసిన మహెూన్నతుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు..బిజేపి విశాఖ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు,యేలూరి ధర్మవతి, కార్యదర్శి,మాదా బత్తుల బుజ్జి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆయన తన భావజాలం తోసుదీర్ఘ పోరాటంతో దేశ రాజకీయ వ్యవస్థపై చెరగని ముద్ర వేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి, గండి లక్ష్మి రావు, అనందపురం మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు అల మండ లక్ష్మి, బిజేపి సీనియర్ నాయకులు బోర శ్రీను, అనందపురం మండల ఎస్సీ మోర్చ అధ్యక్షులు మల్లారపు క్రిష్ణ, దుక్క అప్పల సూరి బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**అనకాపల్లి విజయభాను న్యూస్ : జగన్నాథ స్వామి రథం కి సొంత నిధులతో తుదిమెరుగులు దిద్దుతున్న సర్వేజనా ఐక్యవేదిక వ్యవస్థాపకులు కోరిబిల్లి పరి అనకాపల్లి గవరపాలెం స్థానిక అగ్గి మరిచెట్టు వద్ద వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ జగన్నాథ స్వామి రదయాత్ర సంద ర్భంగా సర్వేజనా ఐక్యవేదిక వ్యవస్థాపకులు కోరిబిల్లి పరి ఆధ్వర్యంలో జగన్నాథ స్వామి రథానికి (పెయింటింగ్) పనులు కార్యక్రమం ప్రారంభించారు.**



# విద్యార్థులు ప్రతిభ సాధించడాన్ని ఛాలెంజ్‌గా తీసుకోవాలి

## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి






ఏయూ (విజయభాను న్యూస్) : విద్యార్థులు ప్రతిభ సాధించేందుకు ఒక ఛాలెంజ్‌గా నిలబడాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి అన్నారు. గురువారం ఏయూ కాలేజి ఆఫ్ ఫార్మా సూటికల్ సైన్స్‌లో ఏయూ పూర్వ ఫ్యాకల్టీ, డాక్టర్ కృపాకర్‌పాల్ తాడికొండ జ్ఞాపకార్థం నిర్వహించిన ఇండస్ట్రియల్ ఎప్రోచ్ ఫార్మాసూటికల్ అనటికల్‌టెక్నిక్స్ (ఐపిఎటి-2021-22) జాతీయ వెబినార్ సిరీస్‌కు వీసీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఏయూలో పి.జి. చదుతువుతున్న విద్యార్థులు 90శాతం మంది ప్రభుత్వం నుండి ఫీజు రీఇంబర్స్‌మెంట్ పొందుతున్న వారేనని తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ సాధించి ఏయూలో వారికి నచ్చిన కోర్సుల్లో అడ్మిషన్ పొందిన ఘనత ఉందన్నారు. ఈ విద్యార్థులు ప్రతిభ పరిజ్ఞానినం క్రమశిక్షణ కలిగి ఉన్నారని మంచి ఉపాధి పొందిననాడు వర్సిటీతో పాటు చదువు చెప్పిన గురువులకు, తల్లిదండ్రులకు సంతోషంగా ఉంటుందన్నారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదివి, ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి నిర్వహించిన వైస్ ఛాన్సలర్ల సమావేశంలో ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత విద్య వరకూ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఈ సమావేశంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఫార్మసీ విద్యార్థులకు నూటికి నూరు శాతం ఉపాధి కల్పించే విధంగా ప్లేస్‌మెంట్ ఆఫీసర్ నియామకం చేసినట్లు కూడా ఆయన తెలిపారు. పలు ఫార్మా కంపెనీలతో కూడా పరస్పర అవగాహన ఒప్పందాలు జరిగాయన్నారు. ఫార్మసీ విద్యార్థులకు నూతనంగా మహిళా హాస్టల్ నిర్మాణం చేశామని, 50 గదుల్లో 200 మంది పీజీ, యూజీ విద్యార్థులకు ఇక్కడ వసతి కల్పించినట్లు తెలిపారు. అదే విధంగా బోయ్స్ హాస్టల్ హర్షవర్ధనలో 120 మంది ఫార్మసీ విద్యార్థులకు వసతి కల్పించామన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంఓ ఛైర్‌ప్రొఫెసర్లు ఏర్పాటు చేసి, విద్యార్థులకు నాణ్యమైన బోధన అందిస్తున్నామన్నారు. ఛైర్ ప్రొఫెసర్లు, ఢిల్లీ ఐఐటీలో తరువాత, ఆంధ్రా యూనివర్సిటీలో ఏకంగా 18 మంది ఛైర్‌ప్రొఫెసర్లను నియమించామన్నారు. త్వరలోనే ఆంధ్రా విశ్వవిద్యాలయం శతవార్షిక ఉత్సవాలు నిర్వహించుకొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయం, ప్లాస్టిక్ రహిత క్యాంపస్‌గా తీర్చి దిద్దేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణ చాలా అవసరమని సూచించారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ ఫార్మాలోని 12 వెబినార్ సిరీస్ నిర్వహించిన ఘనత అద్యాపకులదేనని పేర్కొన్నారు. ఏయూ కాలేజి ఆఫ్ ఫార్మా ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్, ఏయూ ఈసీ మెంబర్ డాక్టర్ ఏ.కె.ఎం పవార్, డాక్టర్ ఎ.ఎల్ రవికిషోర్, ఎం.మదన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఫార్మాకళాశాలలో వైస్ ఛాన్సలర్ మామిడి మొక్క నాటారు.

# ఘనంగా డా.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 69వ వర్ధంతి



గాజువాక(విజయభాను న్యూస్): పాతకర్నవానిపాలెం బీజేపీ కార్యాలయంలో భారతీయ జన్ సంఘ్ పార్టీ సంస్థాపక అధ్యక్షులు మాజీ కేంద్ర మంత్రివర్యులు,కలకత్తా మాజీ వైస్ చాన్సులర్ డా శ్యామ ప్రసాద్ ముఖర్జీ 69వ వర్ధంతి సందర్భంగ 'బలిదాన్ ధివస్( కార్యక్రమం నియోజకవర్గ కోఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో ఘణంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా నేషనల్ ఫిషరీస్ డెవలెప్మెంట్ బోర్డు మెంబరు సిరసపల్లి నూకరాజు సీనియర్ నాయకులు బాటా శ్రీను తదితరులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘణ నివాళులర్పించారు. ఈ సందర్భంగ నరసింగరావు మాట్లాడుతూ ఒక దేశంలో రెండు రాజ్యాంగాలు,ఇద్దరు ప్రధానులు, రెండు జెండాలు ఉండకూడదన్న డా.శ్యామాప్రసాద్ ముఖర్జీ కలను లిదేశ ప్రదాని శ్రీ నరేంద్రమోదీ ప్రభుత్వంలి సాకారం చేసిందని ఆర్టికల్ 370 రద్దు చేసి జమ్మూకాశ్మీర్ ని భారతదేశంలో విలీనం చేసారని అన్నారు. సిరసపల్లి నూకరాజు మాట్లాడుతూఆ మహనీయుని వర్ధంతి సందర్భంగా,వారి జాతీయవాద భావాలను అనుకరిస్తూ వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. బాటా శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ జన్ సంఘ్ పార్టీ జనతా పార్టీ గాను అనంతరం భారతీయ జనతా పార్టీగ రూపాంతరం చెంది నేడు ప్రపంచంలో అత్యధిక సభ్యులున్న ఏకైక రాజకీయ పార్టీగా ఎదిగిందని దీన్ దయాల్ ఉపాధ్యాయ,మాజీ ప్రదాని అటల్ బీహారీ వాజ్పయ్,మోదీ వంటి గొప్ప నేతల సేవలను దేశ అభ్యున్నతికి అందించిన ఘణత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకరరావు , బొండా యల్లాజీరావు,తాతారావు,రోహిణి,భువనేశ్వరి,పుష్పలత, గీతాసింగ్ ,నాగేశ్వరరావు,జిలకర్ర రమణ,పేర్ల అప్పారావు ,సోమశేఖర్ ,కరణం వెంకటరావు,తాతారావు,కృష్ణంరాజు ,సత్తిబాబు,ప్రసాద్వర్మ ,రామస్వామి ,రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# భీమిలీ సబ్ రిజిస్టర్‌గా వి.తులసీరామ్



భీమునిపట్నం : భీమిలీ సబ్ రిజిస్టర్ వి. తులసీ రామ్ గురువారం బాధ్యతల స్వీకరించారు. ఇక్కడ సబ్ రిజిస్టర్ గా పని చ్ఛేసిన రవి కుమార్ శ్రీకాకుళం జిల్లా టెక్కలి బదిలీ అయ్యారు. తులసీ రామ్ ఇచ్ఛాపురం నుండి ఇక్కడికి బదిలీ పై భీమిలి వచ్చారు.

### పూడిమడకలో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు

అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : వాసు ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఈనెల 26 తేదీన పూడిమడకలో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు . కీర్తిశేషులు బండా వాసు మొదటి వర్ధంతి సందర్భంగా వాసు ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నామని మొదటి బహుమతి 10000, రెండవ బహుమతి 8000 , మూడవ బహుమతి 6000, నాలుగో బహుమతి 4000 . ఎంట్రీ ఫీజు 200 చెల్లించాలన్నారు.భోజనం సదుపాయం కల్పిస్తామని నిర్వాహకులు తెలిపారు . మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 9849729218, 91105534259, 7396257622 సంప్రదించాలన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### ఊహాలోకంలో...

ఇప్పటి తరానికి- అంటే 2000 సంవత్సరం తర్వాత పుట్టినవాళ్లకు (పోస్ట్ మిలీనియం జనరేషన్‌కు) టెక్నాలజీ ప్రధాన సాధనం, ఆసక్తి. ఈ టెక్నాలజీ ఆధారిత పరికరాలతో పనిచేస్తుంటారు. ఆధునిక సౌకర్యాలు పొందుతుంటారు. ఇలా నిత్యజీవితంలో భాగమైన టెక్నాలజీతోనే వాళ్ల అనుబంధం పెనవేసుకుంటున్నది. ఏ ఫుడ్ ఏ హోటల్‌లో బాగుంటుందో ఆన్‌లైన్ రివ్యూలు చూసి తెప్పించుకుంటారు. ఎలాంటి బట్టలు కావాలన్నా, సినిమాలు చూడాలనుకున్నా, ప్రయాణాలు చేయాలనుకున్నా, డాక్టర్‌ను కలువాలనుకున్నా ప్రతిదానికీ ఆన్‌లైన్ మార్గమే పరిష్కారం. ఎలక్ట్రానిక్ టెక్నాలజీపైనే విస్తృతంగా ఆధారపడే 'ఇ- జనరేషన్' ఇది. మొబైల్ ఫోన్ ద్వారా కంఫర్ట్ జోన్‌ను ఏర్పరుచుకున్న తరం ఇతరత్రా కోల్పోతున్నదేమిటో అర్థం చేసుకోలేకపోతున్నది.

యువతరంలో కొందరు ఊహాలోకంలో విహరిస్తూ, సినిమాలు, రకరకాల మీడియాల ప్రభావాలకు లోనవుతూ ప్రేమ, పెండ్లి పేరిట జీవితాలను గందరగోళానికి గురిచేసుకుంటున్నారు. కాలేజీ చదువులప్పుడే తప్పనిసరిగా ప్రేమించాలి, లేకుంటే జీవితం వ్యర్థం అనుకుంటున్నారు. కొంతకాలానికే ప్రేమ విఫలమయిందంటూ ప్రాణాలు తీసుకుంటున్నారు. మరికొందరు ఎదుటివారిపై ప్రతీకార చర్యలకు దిగుతున్నారు. కొన్నిసార్లు తమ ప్రేమను తల్లిదండ్రులు అంగీకరించడంలేదని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వార్తలు తరచూ మీడియాలో కనిపిస్తున్నాయి. తాజాగా.. పెద్దపల్లి జిల్లాలో ఓ యువకుడు తన ప్రియురాలు చనిపోయిందని ఆత్మహత్య చేసుకున్నాడు. హైదరాబాద్‌లో తన ప్రేమను నిరాకరించిందంటూ ఓ ఇంటర్ అమ్మాయిని యువకుడు పొడిచి చంపాడు. మహబూబ్‌నగర్ జిల్లాలో తల్లిదండ్రులు తమ పెండ్లికి అంగీకరించడం లేదంటూ యువతీయువకుల జంట ఆత్మహత్యకు పాల్పడింది. ఇలా అర్థాంతరంగా బతుకులను ముగించేస్తున్న ఘటనలు సమాజానికి ఆందోళనకరమైన పరిణామం. ఆధునిక శాస్త్ర సాంకేతికాభివృద్ధితో అద్భుత ప్రగతి సాధిస్తున్నట్టు ఒకవైపు భావిస్తుంటే, మరోవైపు మానవ జీవితంలో ఇలాంటి అపసవ్యతలు ఎందుకు సంభవిస్తున్నాయనేది విశ్లేషించుకోవాల్సిన అంశం.


ఈ తరానికి స్వతంత్రంగా ఉండాలనే కోరిక ఎక్కువగా ఉంటుంది. డామినేట్ చేస్తుంది. తమ కంఫర్ట్ జోన్‌కు ఇబ్బందికరమనుకుంటే ఎలాంటివారినైనా, ఎలాంటి పరిస్థితులనైనా ఎదిరించాలనుకుంటారు. తల్లిదండ్రులతో ఎక్కువగా కలిసి ఉండాలనే ఆలోచన ఉండదు. అలాగే బంధుమిత్రులు.. వాళ్లతో అనుబంధాల విషయంలోనూ భిన్నంగానే ప్రవర్తిస్తుంటారు. ఇలా ఒకవైపు ఏకపక్షంగా జీవించే లక్షణాలుండేవారికి, మరోవైపు కొన్ని సమస్యాత్మక పరిస్థితుల్లో దృఢంగా, ఆత్మవిశ్వాసంతో నిలదొక్కుకునే ట్కస్థైర్యం లోపించడం విచిత్రకరంగా అనిపిస్తుంది. వీటికి కారణాలను అన్వేషిస్తే- పెరుగుతున్న పోటీ, అవాస్తవిక జీవిత లక్ష్యాలు, ఒంటరితనానికి లోనుకావడం వంటి అంశాలని భావించవచ్చు. జీవన నైపుణ్యాలను తగినంతగా అలవరుచుకోలేనప్పుడు సమస్యలు వారిని భయపెడతాయి. ఇతరుల నుంచి సరయిన సహాయ సహకారాలు పొందకుండా రకరకాల ఆలోచనలతో నిర్ణయాలకు వస్తుంటారు. ఇప్పటి ఆధునికత ఆత్మనిబ్బరాన్ని కలిగించలేకపోతున్నది. 'ఇ- జనరేషన్'కు ఇంగితం లోపిస్తున్నది. దానిని సరిదిద్దాల్సి ఉన్నది. టీనేజ్, యువతీయువకులకు విపరీత ఆలోచనలు రావడానికి కారణాలను అనేక రకాలుగా విశ్లేషించుకోవచ్చు. పరిణతి లేకపోవడం, ఎమోషనల్‌గా తొందరపడటం అనిపించినప్పటికీ వాటికీ పరిష్కారాలను పరిశీలించాలి. ఇంటిలో తల్లిదండ్రులు, ఇతర కుటుంబసభ్యులు, విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు, స్నేహితులు, బయట ఇరుగుపొరుగు.. వీరందరితో అనుబంధాలు కూడా కీలక ప్రభావం చూపుతాయని గమనించాలి. అలా పెరిగేవారిలో తొందరపాటు ప్రమాదకర నిర్ణయాలు తీసుకోవడం తక్కువ. పలు సందర్భాల్లో సమస్యలకు పరిష్కార మార్గాలను పరిశీలించే స్వభావం అలవడుతుంది. తీవ్ర నిర్ణయాలకు వచ్చేవారి లక్షణాలను గమనిస్తే- వాళ్ల ప్రవర్తనలో విపరీత ధోరణులుంటాయి. మాట్లాడటం, నిద్రపోవడం, తినడంలో తేడాలను గమనించాలి. ఇవన్నీ అయితే ఎక్కువగా ఉంటాయి లేదా అసలు ఉండవు. మానసికంగా కుంగుబాటులో ఉంటారు. ఏడుస్తుంటారు. బిగుసుకుపోతారు. చూపుల్లో, చేతల్లో అశాంతి కనిపిస్తుంది. స్తబ్ధుగా లేదా దీర్ఘంగా ఆలోచిస్తున్నట్లు కనిపిస్తారు.

# హస్తినలో ద్రౌపదీ ముర్మూ..

# ప్రధాని మోదీతో భేటీ



దిల్లీ: రాష్ట్రపతి ఎన్నికలోఎన్డీయే తరపున బరిలో దిగిన ద్రౌపదీ ముర్మూ హస్తినకు చేరుకున్నారు. రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత తొలిసారి దేశ రాజధానికి చేరుకున్న ఆమెకు ఘన స్వాగతం లభించింది. దిల్లీ భాజపా ముఖ్య నేతలు ఆమెకు విమానాశ్రయంలో స్వాగతం పలికారు. శుక్రవారం నామినేషన్ దాఖలు చేయనున్న నేపథ్యంలో ఈరోజే ఆమె భువనేశ్వర్ నుంచి దిల్లీ చేరుకున్నారు. ఒడిశా భవన్‌లో కాసేపు విశ్రాంతి తీసుకున్న ద్రౌపది.. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ద్రౌపదితో సమావేశమైనట్టు ప్రధాని స్వయంగా ట్విటర్‌లో వెల్లడించారు. భేటీకి సంబంధించిన ఫొటోలను ఆయన షేర్ చేశారు. రాష్ట్రపతి అభ్యర్థిగా ఆమెను ఎంపిక చేయడాన్ని దేశంలోని అన్ని వర్గాల వారూ ప్రశంసించారని పేర్కొన్నారు. అట్టడుగు వర్గాల సమస్యలపై ఆమెకు ఉన్న అవగాహన, దేశ అభివృద్ధి పట్ల విజన్ గొప్పదంటూ కొనియాడారు. అనంతరం ఆమె కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిశారు. మరోవైపు, ద్రౌపది నామినేషన్ పత్రాలను పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీ నివాసంలో సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది. ఆమెను రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రతిపాదిస్తూ సంతకాలు చేసే వారిలో ప్రధాని నరేంద్ర మోదీ, సీనియర్ మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షాతో పాటు భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, పలువురు కేంద్రమంత్రులు, భాజపా సీనియర్ నేతలు ఉన్నట్టు సమాచారం. అలాగే, ద్రౌపది అభ్యర్థిత్వానికి మద్దతు ప్రకటించిన బిజూ జనతాదళ్ నుంచి సస్మిత్ పాత్రా నామినేషన్ పత్రాలపై సంతకాలు చేసేందుకు జోషీ నివాషం వద్ద ఉన్నారు. పలువురు అగ్రనేతల సమక్షంలో ద్రౌపదీ ముర్మూ తన నామినేషన్ దాఖలు చేసే అవకాశం ఉంది. దిల్లీ బయల్దేరడానికి ముందు ఆమె భువనేశ్వర్‌లో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రపతి ఎన్నికల్లో అందరి సహకారం కోరతానన్నారు. ఓటర్లందరినీ (చట్టసభ్యులు) జులై 18లోపు కలిసి మద్దతు కోరనున్నట్టు తెలిపారు.



విశాఖపట్నం పర్యటనలో ఉన్న ఎంపీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిని మర్యాదపూర్వకంగా తెలుసుకొని ఘనంగా సన్మానించిన వీకేపీసీపీఐఆర్ చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకట రావు.

## కవి సమయం

### అన్నీ నువ్వే

నా జీవితానికి ఆలంబన,
స్వాంతన నువ్వే
కష్టంలో ధైర్య వచనాలను చెప్పి
ముందుకు నడవమని వెన్ను తట్టి
ప్రొత్సహించి నడిపించే నావవు
దుఖంలో అక్కున జెర్చుకొని
చీకటి తర్వాత వెలుగు రాక
తప్పదని
మంచులా చల్లని ఓదార్పు
మాటలను చెప్పి
పసిబిడ్డలా లాలించె దేవతవు
అపజయాలలో ప్రేరణనిచ్చి
సంతొషంలో స్వేచ్ఛా విహంగంలా
ఎగురుతూ
ఆనందాన్నిఅందరికీ పంచిచ్చే
వెన్నెలవు
నాలో ప్రాణ జీవశక్తివి నువ్వు
నా జీవితాధారం,జీవితానికి
మూలం ఆది, అంతం, అన్ని
నువ్వే

సి.ప్రతాప్
ఫ్లాట్ నెంబర్ : 102, శుభ రెసిడెన్సీ
రైల్వే న్యూకోలనీ
విశాఖపట్నం - 530018
మొబైల్ నెంబరు :
98660 71785

## పంచాంగం

మాసం : జ్యేష్ఠ ; తిథి : ఏకాదశి రా.1.03 అశ్విని ఉ.10.59; ఉ.వ.6.51ల 8.30; రా.వ.9.05ల 10.46.

శుక్రవారం 24-06-2022

a మేషం : బ్యాంకు వ్యవహారాలు, ప్రయాణాల్లో మెలకువ వహించండి. ఎదుటివారితో సంభాషించేటపుడు మెలకువ వహించండి. రాజకీయనాయకుల కదలికలపై విద్రోహులు కన్నేసిన విషయం గమనించండి.

b వృషభం : విద్యార్థులకు పోటీ పరీక్షల ఏకాగ్రత, సమయపాలన అవసరం. ఖాదీ, పట్టు, చేనేత, కలంకారీ వస్త్ర వ్యాపారులకు ఆటుపోట్లు తప్పవు. ఉపాధ్యాయులకు ఒత్తిడి, చికాకులు అధికమవుతాయి. స్త్రీలు ఇతరులతో మితంగా సంభాషించటం క్షేమదాయకం. ఉద్యోగస్తులకు అధికారుల నుండి ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి.

c మిథునం : వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. ఏ విషయంలోను ఇతరులపై ఆధారపడక స్వయం కృషినే నమ్ముకోవడం మంచిది. ప్రింటింగ్ రంగాల వారికి బకాయిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బ్యాంకు వ్యవహారాలలో పరి చయం లేని వ్యక్తులతో మితంగా సంభాషించండి.

d కర్కాటకం : మీ సంతానం పరీక్షల పట్ల శ్రద్ధ వహిస్తారు. ఆడిటర్లకు ఒత్తిడి, కాంట్రాక్టర్లకు లాభదాయకం. ఏ విషయంలోను నిరుత్సాహం చెందక అంతా మంచికేనని సర్దుకుపోవటం శ్రేయస్కరం. ఎల్.ఐ.సి పోస్టల్ ఏజెంట్లకు ఒత్తిడి, స్పెక్యులేషన్ రంగాల వారికి చికాకులు తప్పవు. బంధువుల మధ్య సయోధ్య నెలకొంటుంది.

e సింహం : విద్యార్థులకు ఏకాగ్రత వల్ల అభివృద్ధి పొందగలుగుతారు. కొత్త సమస్యలు తలెత్తె అవకాశం ఉంది. మెళుకువ వహించండి. మీ మాటకు సంఘంలోనూ, కుటుంబములోనూ ఆమోదం లభిస్తుంది. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదని గమనించండి. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు.

f కన్య : స్త్రీలతో సంభాషించునపుడు సంయమనం పాటించండి. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు ఏకాగ్రత ముఖ్యం. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనాలు తలకిందులవుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు


g తుల : కాంట్రాక్టర్లకు రావలసిన ధనం అందడంతో నిర్మాణ పనులు వేగవంతమవుతాయి. ఎదుటివారితో ఎలా మాట్లాడినా తప్పుగానే భావిస్తారు. విద్యార్థులకు చదువుతో పాటు ఇతర్రతా ప్రోత్సాహకాలు లభిస్తాయి. ఇతరులకు వాహనం ఇచ్చేటపుడు లౌక్యం పాటించండి. దైవ, పుణ్య కార్యాక్రమాల పట్ల చురుకుగా పాల్గొంటారు.

h వృశ్చికం : ఎదుటివారి విషయాలలో జోక్యం చేసుకోవటం వల్ల మాటపడక తప్పదు. స్త్రీలు గత కొంత కాలంగా అనుభవిస్తున్న సమస్యలు పరిష్కారం కాగలవు. పచారీ, ఫ్యాన్సీ, హోటల్, తినుబండారాలు, క్యాటరింగ్ పనివారలకు పురోభివృద్ధి. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళకు లొంగకుండా స్థిరచిత్తంతో వ్యవహరించవలసి ఉంటుంది.

i ధనుస్సు : ప్రేమికులకు పెద్దల నుండి వ్యతిరేకత, ఇతర్రతా చికాకులు అధికమవుతాయి. కొంతమంది మీ నుండి ధనసహాయం ఆశించవచ్చు. వైద్యులకు చురుకు ధనం, ఆడిటర్లకు ఒత్తిడి, లాయర్లకు కలిసివచ్చే కాలం. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేస్తారు. గృహంలో మార్పులు, చేర్పులకై చేయు యత్నాలు ఫలిస్తాయి.

j మకరం : ఉపాధ్యాయులకు ఒత్తిడి, అక్కౌంట్స్ రంగాల వారికి పనిభారం తప్పవు. స్త్రీలకు శ్రమాధిక్యత, మానసికాందోళనల వల్ల ఆరోగ్యము మందగిస్తుంది. చిన్నతరహా, కుటీర పరిశ్రమల వారికి ప్రోత్సాహకరం. చిరు వ్యాపారులకు చికాకులు తప్పవు. బంధువుల రాకపోకలు అధికమవుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు. k కుంభం : స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. ఉద్యోగస్తుల తొందరపాటు చర్యలు, నిర్లక్ష్యం వల్ల కొత్త సమస్యలెదుర్కోవలసి వస్తుంది. పత్రిక రంగాల్లో వారు, రచయితలు ఆశించే మర్పులకోసం కొంత కాలం వేచియుండక తప్పదు.

L మీనం : దంపతుల మధ్య సఖ్యత నెలకొంటుంది. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు పోకుండా ఏకాగ్రతతో పని చేయవలసి ఉంటుంది. స్త్రీలకు ముఖ్యుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. అయినవారితో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది.



## సంకీర్తన

# సంపదలను ప్రసాదించే శివుడు

జీవితాన్ని ఆర్థిక పరిస్థితి ఎంతగానో ప్రభావితం చేస్తుంది. అన్ని ఆనందాలు .. సంతోషాలు ఆర్థిక పరిస్థితితో ముడిపడి లేకపోయినా, అది చూపించే ప్రభావం ఎక్కువగానే ఉంటుంది. అవసరాలు .. ఆపదల బారినుంచి బయటపడటానికి ఆర్థిక పరిస్థితి బాగా ఉండవలసిందే. అలాంటి పరిస్థితుల్లో ఆయురారోగ్యాలతో పాటు ప్రతి ఒక్కరూ సంపదలను కూడా భగవంతుడిని కోరుతుంటారు.

ఇలా సంపదలను పొందాలనుకున్నవాళ్లు, పరమ శివుడిని పూజించడం వలన ఫలితం ఉం టుందని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబు తున్నాయి. సోమవారం పరమ శివుడికిఅత్యంత ప్రీతికరమైన రోజు. ఈ రోజున స్వామివారిని మారేడు దళాలతోను .. శంఖు పుష్పాలతోను పూజించడం వలన, సంపదలు చేకూరు తాయని ఆధ్యాత్మిక గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి. అందువలన ఆర్థికపరమైన ఇబ్బందుల నుంచి బయటపడాలనుకునేవాళ్లు, సదాశివుడిని ఈ రీతిగా పూజించి ఆయన అనుగ్రహాన్ని పొందవచ్చు.

**ఆపదలు తొలగించే అమ్మవారు**

శక్తి స్వరూపిణి అయిన అమ్మవారు ఏ రూపంలో వున్నా .. ఏ పేరుతో కొలవబడుతూ వున్నా అమ్మ ప్రేమతో అనుగ్రహిస్తూనే ఉంటుంది. అందువల్లనే అమ్మవారి ఆలయాలు ఎక్కడ వున్నా భక్తులతో నిత్యం సందడిగా కనిపిస్తూనే ఉంటాయి. అమ్మవారిని పూజించడం వలన సౌభాగ్యం నిలుస్తుందని ..

సంపదలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తుంటారు.

ఇక అమ్మవారు ఆవిర్భవించిన 'అష్టమి' తిథి రోజున ఆ తల్లిని పూజించడం మరింత మంచిదని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి.

అష్టమి రోజున అమ్మవారిని పూజించడం వలన .. పారాయణం చేయడం వలన .. ఆ రోజున 8 రకాల వంటకాలు నైవేద్యంగా సమ ర్పించడం వలన విశేషమైన ఫలితాలు కలుగుతాయి. ముఖ్యంగా అనారోగ్యాలు .. ఆపదలు దరిచేరవు. జీవితాన్ని అనారోగ్యాలు .. ఆపదలు అతలాకుతలం చేస్తుంటాయి.

అందువలన అలాంటి గండాల బారిన పడకుండా అష్టమి రోజున అమ్మవారిని ఆరాధిస్తూ ఉండాలి.



## గర్భిణీ, బాలింతలకు
# ఇకపై వేడి వేడి భోజనం
### అంగన్వాడీ లో జూలై 1 నుండి ప్రభుత్వ ఆదేశాల మేరకు అమలు



**సీడీపీఓ యల్.సుజాత**

అనకాపల్లి జిల్లా (నర్సీపట్నం) : గర్భిణీ స్త్రీలు, బాలింతలకు జూలై 1వ తేదీ నుండి అంగన్వాడీ కేంద్రాల్లోనే వేడి వేడి పౌష్టికాహారాన్ని అందిస్తారని కోట ఉరట్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ యల్ సుజాత విలేకరుల ప్రతినిధి యమ్ ఏ రాజు కి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోవిడ్ - 19 కారణంగా ఇప్పటివరకు ఇంటికి సరుకులు పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇకపై అంగన్వాడీ కేంద్రాల్లోని గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పోషకాహారం వండి వడ్డిస్తారు అని ఆమె అన్నారు. ప్రాజెక్టు పరిధిలో గల 247 కేంద్రాల్లోనూ జూలై ఒకటో తేదీ నుండి మాకవరపాలెం మండలం, నాతవరం మండలం, కోటవురట్ల మండలం లలో పథకాన్ని పూర్తిగా అమలు చేస్తామని ఆమె తెలిపారు. ఇకపై టేక్ హోమ్ రేషన్ పద్ధతి ఉండదనే విషయాన్ని తల్లులు గుర్తుంచుకొని, ఈ పథకాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఒక ప్రకటనలో కోరారు.

## ఎస్ఓఎస్ ఫౌండర్ హెర్మన్ మైనర్ నూట మూడవ
# జయంతి వేడుకలు






భీమునిపట్నం (విజయభాను న్యూస్) : స్థానిక ఎస్.ఓ.ఎస్ బాలల గ్రామంలో ఎస్ ఓ ఎస్ ఫౌండర్ హెర్మన్ మైనర్ నూట మూడవ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా ఆర్డీవో ఎస్ భాస్కరరెడ్డి హాజర య్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి తండ్రులు లేని పిల్లలను అక్కున చెర్చుకుని వారికి విద్యాబుధ్ధులు చెప్పడమే కాకుండా వారిని ఉన్నత శిఖరా లను అధిరోహిం చుటలోను ఎస్.ఓ.ఎస్ ఎన లేని పాత్రను వహిస్తుందనీ చెప్పారు. ఇక్కడ ఉండే పిల్లలు చక్కగా చదువు కుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలనీ ఆకాం క్షించారు. ఈ సందర్భంగా బాలబాలికలుచేసిన పలు నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి చైర్ పర్సన్ రాధ, డైరెక్టర్ కోన రవీంద్ర కుమార్, సిబ్బంది దుర్గ రాజు, కృష్ణ వేణి రెడ్డి, ప్రదీప్ , జాన్ , మదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ హయంలోనే గ్రామాలో అభివృద్ధి
### - పలువురికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన
### మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్




అల్లూరి సీతారామరాజు జిల్లాఅరకులోయ (విజయభాను న్యూస్) నియోజకవర్గం లోని డుంబ్రిగూడ మండలం కొర్రాయి పంచాయితి పెద్ద అంజోడ,చిన్న అంజొడ,సిమిలిగూడ మూడు గ్రామాలో గురువారం మండల అధ్యక్షుడు తుడుము సుబ్బా రావు పర్యటించి బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా అరకు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఘన స్వాగతం పలికారు అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ హయంలోనే గిరిజన గ్రామాలు అభివృద్ధి జరిగిందని నాడు వైసిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజల జీవితాలతో చెలగటమాడు తున్నాయని అదే విధంగా జిఒ నెం 3 రద్దు చేసి గిరిజన ప్రాంతాల్లో చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా చేశారని అధికారంలో ఉన్న గిరిజన ప్రాంత ఎమ్మెల్యేలు ఎంపీ కనీసం దీనిపై స్పందించకపోవటం చాలా దుర్మార్గమనరు ప్రజలు వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనకు గమనిస్తునారానారు పంచాయతీ పరిధిలోగాలా వైసిపి బీజేపీ నాయకులు కార్యకర్తలు విసుగు చెంది మూడు గ్రామాల వైసిపి బీజేపీ కార్యకర్తలు, సుమారుగా 80 కుటుంబాలకు మాజీ మంత్రి కీడారి శ్రావణ్ కుమార్ టీడీపీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో అర్హు లుగా ఉన్న పించను దారులకు పించను ఇవ్వలేని దుస్తితి నెలకొందని అదే విధంగా డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తామని చెప్పి చేయలేని స్థితిలో ప్రభుత్వం ఉందని డ్వాక్రా మహిళలు పొదుపు చేసిన డబ్బులు సంక్షేమ పథకాలకు దారిమల్లించిన దౌర్భాగ్య స్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని రేషన్ కార్డులు పింఛన్లు చాలా మందికి నియమాలు పెట్టి తొలగించిన పరిస్తితి ఉందని తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అర్హత కలిగి ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు,రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి చంద్ర బాబు నాయుడు కు ముఖ్యమంత్రి చేయడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుబ్బారావు, మాజీ ఎంపీపీ కొర్ర దన్నెరావు,మాజీ కో ఆపరేటివ్ డైరెక్టర్ భాస్కరరావు,వైస్ ప్రెసిడెంట్ జగన్నాథం,మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కొర్ర రవి కుమార్,టీడిపి సీనియర్ నాయకులునర్సు,నాగరాజు, దామోదర్, గుజ్జెలి బొంజిబాబు, కుమార్,రమేష్,బాలరాజు గ్రామస్తులు బలరాం,బుజ్జిబాబు, రాం బాబు, మధునాయుడు టీడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అత్యధిక మార్కులు సాధించిన శ్రీ నవోదయ జూనియర్ కాలేజీ విద్యార్థులు




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సీతమ్మధార శ్రీ నవోదయ జూనియర్ కాలేజీలో చదువుతున్న టువంటి తమ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు అని కాలేజ్ చైర్మన్ బిశెట్టి .రాము తెలిపారు గురువారం గురుద్వారా వద్ద గల కాలేజీలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తూ ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థులు జూనియర్ సీనియర్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు ఆయన తెలిపారు. 470 కి 464 మార్కులు విద్యార్థులకు వచ్చేయ్ అని ఆయన పేర్కొన్నారు తమ కాలేజీ లో పనిచేస్తున్న అధ్యాపకులు కృషి తల్లిదండ్రులు ప్రోత్సాహం వల్లే మెరుగైన ఉత్తీర్ణత సాధించాలని ఆయన తెలిపారు అనంతరం విద్యార్థులకు తల్లిదండ్రులను అభినందించారు ఈ కార్యక్రమంలో కాలేజీ విద్యార్థులు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ శ్రీ శ్రీ మోదమాంబ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న
# వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం చీడికాడ గ్రామం లో శ్రీ శ్రీ శ్రీ మోద మాంబ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ఈ మహోత్సవ కార్యక్రమంలో బొడ్డు శ్రీను, శ్రీరామ్ మూర్తి, సురేష్, నాగరాజు, శ్రీనివాస్, గోవింద్, మసే నమ్మ, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున భక్తులు తదితరాలు పాల్గొన్నారు.

# త్వరలో ఎంవీఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రారంభం




అనకాపల్లి (విజయభాను న్యూస్) : గత కొంత కాలంగా అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో ముత్యాల గార్మెంట్స్ అధినేత, ప్రముఖ పారిశ్రామిక వేత్త, స్థానికులు ముత్యాల వెంకటేశ్వరరావు ఎంవీఆర్, గత కొంతకాలంగా వ్యక్తిగతంగా తమ స్వంత నిధులతో అనేక ఆధ్యాత్మిక, విద్య, వైద్య, క్రీడా, ఆరోగ్య, ఉపాధి, అన్న దాన కార్యక్రమాలు చేసి కొచ్చారు. ఇక నుండి విస్తృత స్థాయిలో సేవాలందించాలని దృకృధం తో ఎంవీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించి అతి త్వరలో పలు సేవలు అందించాలని గురువారం సాయింత్రం స్థానిక నరసింగరావు పేట,ముత్యాల గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశము ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంవీఆర్ పెద్ద తనయుడు రాజేష్ (రాజా బాబు) త్వరలో ఎంవీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఈ ట్రస్ట్ ద్వారా సేవలు విస్తారిస్తా మన్నారు. దీనికి సంబంధించిన ఆర్థిక వనరులు సమాకూర్చి పలు కార్యక్రమాలకు ఉపయోగించినట్లు స్పష్టం చేశారు. ఈ ట్రస్ట్ సేవల్లో ఎంవివర్ యువసేనా సభ్యులు, ఆఫీస్ సిబ్బంది, ఎంవీఆర్ అభిమానులు, శ్రేయభిలాషులు, భాగస్వామ్యం అవ్వుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవీఆర్ సైన్యం, నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

### వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో
## సంఘం ఈస్ట్ అధ్యక్షులు సూరం నాయుడు అధ్యక్షతన తూర్పు నియోజక కార్యవర్గ సమావేశం
### ముఖ్య అతిథిగా హాజరైన బీసీ కులాల సంక్షేమ సేవా సంఘ రాష్ట్ర అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్



విశాఖపట్నం (విజయభాను న్యూస్): ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘం విశాఖ ఈస్ట్ అధ్యక్షులు సూరం నాయుడు అధ్యక్షతన ఈరోజు సాయంత్రం ఆరిలోవ టీఎస్ పాయింట్ దగ్గర గల సంఘం కార్యాలయంలో లో తూర్పు నియోజక వర్గం సంబంధించిన కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ హాజరయ్యారు ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గ సంబంధించిన నియోజకవర్గ కమిటీని నియ మించడం జరిగింది తూర్పు నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ గా చిరంజీవిని ఉపాధ్యక్షులుగా బి లక్ష్మణరావు నీ ప్రధాన కార్యదర్శి గా కే అప్పల రాజు ని సహాయ కార్యదర్శి గా వై గణేష్ ని నియమిస్తూ నియామక పత్రాలు అంద జేయడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కొణ తాల శ్రీనివాస్ మాట్లాడుతూ మన యొక్క బీసీ సంఘం ఇప్పటికే ఏడు జిల్లాల్లో పటిష్టంగా ఉందని అలాగే నియోజక వర్గాల వారీగా వార్డుల వారీగా అధ్యక్షులు కూడా నిర్మించడం జరిగిందని త్వరలోనే మన సంఘం తరపున భారీ బి సి సమావేశం ఏర్పాటు చేస్తామని తెలియజేశారు రాష్ట్ర కార్యదర్శి అయినటువంటి పిల్ల అప్పారావు మాట్లాడుతూ మన సంఘం గత రెండు సంవత్సరాల నుంచి బీసీల అభివృద్ధి కొరకు కృషి చేస్తుందని నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లాలలో జిల్లా కమిటీ లు ఏర్పాటు చేస్తామని అని తెలియజేశారు తూర్పు నియోజకవర్గ అధ్యక్షులు వి ఎస్ టి నాయుడు మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని మేము అందరం కలిసికట్టుగా సంఘాన్ని ముందుకు నడిపిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కే కాత్యాయిని దాది అన్నపూర్ణ సిహెచ్ అప్పారావు బీ త్రినాథ్ తదితరులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# దేశ సమైక్యత కోసం పోరాడిన వ్యక్తి ముఖర్జీ
### బీజేపీ కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : దేశ సమైక్యత కోసం పోరాడిన వ్యక్తి శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని ఎలమంచిలి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు అన్నారు . గురువారం స్థానిక బిజెపి కార్యాలయంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు . బిజెపి కన్వీనర్ రాజాన మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జనసంఘ్ ను స్థాపించి దేశంలో మొదటి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా స్థానం పొందారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజాన రాజు, మేరుగు కాసుబాబు, పల్లి రాజబాబు, అగ్గాల హనుమంతు , మట్టా నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో శ్రీ కృష్ణా జూనియర్ కాలేజ్ విద్యార్థుల ప్రతిభ



భీమునిపట్నం(విజయభాను న్యూస్) : ఇంటర్ ప్రథమ, ద్వీతీయ సంవత్సర ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులును కరెస్పాండంట్ బి.నరసింగరావు అభినదించారు.

మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు ఇంటర్ ద్వీతీయ మరియు డిగ్రీ విద్యను ఉచితముగా అందిస్తాము అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందివ్వడంములో మేము ముందుటాము అని అన్నారు. ప్రిన్సిపాల్ కె.సింహాచలం ప్రతిభ కనబరిచిన విద్యారుల మార్కులు ప్రకటించారు. దల్లి రెడ్డి సి ఈ సి లో 471, తేజస్విని ఎంపీసీ లో 461, దేవి ఎంపీసీ లో 456, దీపిక ఎంపీసీ లో 970, ఎన్.తేజస్విని ఎంపీసీ 954, కె. రాము ఎంపీసీ 945 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు.

ఈ కార్యక్రమంలో...

వైస్ ప్రిన్సిపాల్ ఎం. తాతారావు, అధ్యాపకులు రాజేష్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తి రాజు

అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : గ్రామాల్లో సమస్యలు ఉంటే అధికారులు దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రవేశపెట్టారని యలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు అన్నారు. గురువారం రాంబిల్లి మండలం దిమిలి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ మేరకు ప్రజలకు అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం ఎంపీపీ కోన సంధ్య బుజ్జి, కో జడ్పిటిసి నర్మాల కుమార్ , వైసిపి నాయకులు తోట వెంక టేష్, కారుకుండి శ్రీను ,నాలుగు మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక భవన నిర్మాణం కొరకు స్థలం కేటాయించాలని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిని కోరిన నగర మేయర్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) :విశాఖ నగరంలో యాదవుల సామాజిక భవనం నిర్మాణం కొరకు స్థలం కేటాయించాలని రాజ్యసభ సభ్యులు వి. విజయసాయిరెడ్డిని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. గురువారం ఆమె ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్, కార్పొరేటర్ ఉరికుటి నారాయణరావు తో కలసి యాదవుల సామాజిక భవనం స్థలం కేటాయింపు కొరకు ఆర్కే బీచ్ కోస్టల్ బ్యాటరీ వద్ద వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బీసీల పక్షపాతని ఆయన బీసీల కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. నేడు కోస్టల్ బ్యాటరీ వద్ద రాజ్యసభ సభ్యులు వి. విజయ సాయి రెడ్డి సౌజన్యంతో నిర్మిస్తున్న మత్స్యకారుల ఆరాధ్య దైవం పోలమాంబ, కొత్త మాంబ, భూలోక మామ ఆలయ నిర్మాణం పనులు పరిశీలనకు విచ్చేసిన సభ్యులను కలసి యాదవుల సామాజిక భవనం నిర్మాణం కొరకు స్థలం కేటాయించాలని వినతిపత్రం సమర్పించామని అందుకు ఎంతో సహృదయం తో రాజ్యసభ సభ్యులు ఆ వినతి పత్రం తీసుకుని జిల్లా కలెక్టర్ కు వెంటనే సిఫార్సు చేస్తూ యాదవల సామాజిక భవనం నిర్మాణం కొరకు స్థలం పరిశీలన చేసి వెంటనే మంజూరు చేయాలని ఆదేశించారని తెలిపారు. వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కు సిఫార్సు చేసినందుకు విజయసాయిరెడ్డికి మేయర్ కృతజ్ఞతలు తెలుపుతూ మహానగరంలో యాదవుల అద్భుదయ్యానికి విజయ సాయిరెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఆర్కే బీచ్ లో గోకుల్ పార్క్ అభివృద్ధి, శ్రీ క్రిష్ణ మందిరం పునర్నిర్మాణానికి ఆయన ఎంతో కృషి చేసి అభివృద్ధి చేశారు అని తెలిపారు. ఇప్పటికే యాదవుల సామాజిక భవన స్థలం కేటాయింపుపై ఉమ్మడి విశాఖ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్, టిటిడి ఛైర్మన్ వై వి సుబ్బారెడ్డి, జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

ఇప్పటికే అన్ని కులాల వారికి జగనన్న ప్రభుత్వం సామాజిక భవన నిర్మాణం కొరకు స్థలాలను జిల్లాల వారీగా కేటాఇస్తున్నారని, అలాగే మన నగరంలో యాదవుల సామాజిక వర్గం వరకు స్థలం మంజూరు చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. అలాగే యాదవ సామాజిక భవనం నిర్మాణం కల తొందరలో ఈ ప్రభుత్వం ద్వారా నెరవేరుతుందని హర్షం వ్యక్తం చేశారు.

## ఎస్ఎఫ్ఐ, డిఓఎఫ్ఐ ఆధ్వర్యంలో సిఐటీయు రాస్తారోకో

భీమునిపట్నం : అగ్ని పథ్ స్కీమ్ రద్దు చేయాలని సిఐ టియు ఎస్ఎఫ్ఐ, డిఓ ఎఫ్ఐ ఆధ్వ ర్యంలో రాస్తా రోకో నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా రవ్వ నర్సింగ రావు, ఎస్.అప్పల నాయుడు, శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ దీని వలన దేశ యువత నష్టపోవ డమే కాకుండా, దేశ సార్వ భౌమ త్వానికి దేశ రక్షణ రంగానికి తీవ్రమైన నష్టం జరుగు తుందని తెలిపారు. దేశ రక్షణ రంగంలో కాంట్రాక్టు పద్ధతి ప్రవేశపెట్టడం సిగ్గు చేటని ఈ దేశాన్ని అంబానీ, ఇతర పారిశ్రామిక కాంట్రాక్టర్లకు అప్పజెప్పడానికి బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, ఇది దేశానికి అంత శ్రేయస్కరం కాదని చెప్పారు. ఇప్పటికే ఒక పక్క డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచుతూ, మరొక పక్క ఈ దేశాన్ని కాపాడే జై జవాన్, జై కిసాన్ లకు నష్టం కలిగించడం చేస్తున్నారనీ చెప్పారు.

# మీ ప్రయాణం అద్భుతంగా ఉండేలా చూస్తాం






మందికి ఉద్యోగాలు కల్పిస్తోంది నెలరోజులు తిరక్కముందే 6,400 మంది మన కళ్లముందే ఉద్యోగాలు చేసే పరిస్థితి వస్తుంది శంకుస్థాపన మూడు ప్రాజెక్టులకు వేశాం. ఇదే ఈఎంసీలో డిక్సన్ టెక్నాలజీస్ యూనిట్‌కు శంకుస్థాపన చేశాం. నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఏడాది కాలంలో పూర్తవుతుంది. 850 మందికి ఉద్యోగాలు వస్తాయి ఫాక్స్‌లింక్ ఇండియా లిమిటెడ్ కంపెనీ మరో రూ.300 కోట్ల పెట్టుబడి పెడుతుంది ఏడాదిలో ప్రొడక్షన్ కూడా స్టార్ట్ చేస్తుంది ఈ ఈఎంసీకి రాకముందు అపాచీ సంస్థకు సంబంధించిన సంస్థకు రూ.800 కోట్ల పెట్టుబడితో ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నారు. 15 నెలల్లో పూర్తవుతుంది. 10వేల మందికి ఉద్యోగా అవకాశాలు వస్తాయి ఇవాళ అన్నీ కలిపితే మూడు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశాం. మరో 3 ప్రాజెక్టులనుకూడా ప్రారంభించాం. వీటి అన్నింటి ద్వారా దాదాపుగా రూ.4వేల కోట్ల పైచిలుకు పెట్టుబడి,

దాదాపుగా రూ.20వేల మందికి ఉద్యోగాలు వస్తున్నాయి. ఇక్కడ యూనిట్లు పెట్టిన వారందరికీ ఒక్కటి చెప్తున్నా. రాష్ట్ర ప్రభుత్వం మీతో ఉంది. ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి ఒక్క ఫోన్‌కాల్ దూరంలో ఉన్నాం.

ఇనగలూరులో అపాచీ పరిశ్రమ ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమన్నారు. మొదటి దశలో రూ.350 కోట్లు, వచ్చే ఐదేళ్లలో మరో 350 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు సీఎం జగన్ తెలిపారు.

అపాచీ పరిశ్రమలో అడిడాస్ షూలు, లెదర్ జాకెట్స్, బెల్ట్‌లు వంటి ఉత్పత్తులను తయారు చేస్తారు. అపాచీ పరిశ్రమ ఏర్పాటుతో 10 వేల మందికి ఉద్యోగాలు అవకాశాలు లభిస్తాయ న్నారు. 2023 సెప్టెంబర్ కల్లా పరిశ్రమ అందుబాటులోకి వస్తుందన్నారు. పరిశ్రమ ఏర్పాటుతో 80 శాతం మంది స్థానికులకే ఉద్యోగాలు వస్తాయని సీఎం జగన్ తెలిపారు.






**ఏపీ ప్రభుత్వం తోడ్పాటు మరువలేనిది: టోనీ**

పరిశ్రమల ఏర్పాటుకు సహకారం అందించిన ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డికి అపాచీ కంపెనీ డైరెక్టర్ టోనీ కృతజ్ఞతలు తెలియజేశారు. పరిశ్రమల ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వం అందించిన తోడ్పాటు మరువలేనిదన్నారు. పారిశ్రామికరంగాన్ని సీఎం జగన్ ప్రోత్సహిస్తున్నారన్నారు.

కచ్చితంగా ఆ సమస్యను పరిష్కరించి.. మా రాష్ట్రంలో మీ ప్రయాణం అద్భుతంగా ఉండేలా చూస్తామని హామీ ఇస్తున్నాం. అందరికీ అభినందనలు అంటూ సీఎం జగన్ తన ప్రసంగాన్ని ముగించారు.



# సచివాలయ భవనాలు వేగవంతంగా పూర్తి చేయాలి

## యస్.మాణిక్యం మండల ఇంజనీరింగ్ అధికారి, అనంతగిరి



అనంతగిరి, విజయభాను న్యూస్ : ఈ రోజు మండల ఇంజినీరింగ్ అధికారి యస్,మాణిక్యం ఆధ్వర్యంలో మండలంలో గల సచివాలయ భవన నిర్మాణ మెటీరియల్ సప్లయర్స్ తో మరియు ఆయా గ్రామ సచివాలయ సహాయక ఇంజినీర్లతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న గ్రామ సచివాలయ భవనాలను వేగవంతంగా పూర్తిచేయడానికి అవసరమైన సూచనలు చేయడం జరిగింది. ఇప్పటివరకు పూర్తిచేసిన పనులకు ఇన్నాళ్లు సంకేతిక కారణంగా బిల్స్ అప్లోడ్ ఆలస్యమయ్యేది. కానీ ప్రస్తుతం ఆ సమస్య లేదని, రివైజెడ్ ఎస్టిమేట్స్ ద్వారా ఇప్పటివరకు ఆగిపోయిన ఇసుక బిల్స్ కూడ అప్లోడ్ అవ్వనుందని అలాగే సిమెంట్ సరఫరా కూడ జరుగుతున్నాయని కనుక ఇక భవన నిర్మాణలు పూర్తి చేయాలనీ పై అధికారుల ఆదేశాలు, సూచనలు మేరకు ఈ ఏడాది ఆగస్టు చివరికల్లా సచివాలయ భవనాలు, సెప్టెంబర్ కల్ల రైతుభరోసా, ఆరోగ్య కేంద్రాలు పూర్తి చేయాల్సిన ఉందని కనుక ఉప్రణాళిక తోమనం ముందుకు వెళ్లాలని సూచిండం జరిగింది.

# సోర్టెడ్ సెమిన్ పథకం పై అవగాహన సదస్సు



భీమునిపట్నం (విజయ భాను న్యూస్) : భీమిలీ మండలం, మజ్జివలస గ్రామంలో రైతు భరోసా కేంద్రం లో డి ఎల్ డి ఎ ఈ ఓ డా రామ్మోహనరావు అధ్యక్షతన సోర్టెడ్ సెమిన్ పథకం గూర్చి అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జిల్లా పశు గణాభి వృద్ధి శాఖ చైర్మన్ గాడు వెంకటప్పుడు పాల్గొని మాట్లాడుతూ ఈపథకం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం ద్వారా మన ఆంధ్రప్రదేశ్ పశు సంవర్ధ శాఖ అమలు చేయడం జరుగుతుంది అన్నారు. దీన్ని ముఖ్య ఉద్దేశం ఏమిటంటే ఈ వీర్యం ద్వారా 90% ఆడ పెయ్యలు పుట్టి ఆ ప్రాంతం లో మంచి జాతి లక్షణాలు కలిగిన అడపశువులు 2నుండి 3 సంవత్సరాల లో అభివృద్ధి చెంది పాల ఉత్పతి దిగుబడి పెరుగుతుంది అన్నారు.

కావున ప్రతి పాడి రైతు ఈ వీర్యం ను ఉపయోగించికొని అభివృద్ధి సాదించాలని కొనియాడారు. ఈ ఓ డా రామ్మోహనరావు మాట్లాడుతూ వీర్యం ఖరీదు రూ 2025. లకు 3 డోసులు. అంటే ఒక వీర్య నాలిక డోసు ఖరీదు రూ 675. కాని ప్రభుత్వం రూ 1275 సబ్సిడీ ఇచ్చి మన రైతు లకు రూ 750 /- కు 3 డోస్లు ఇస్తున్నారు కావున ప్రతి పాడి రైతు ఈ పథకం ఉపయోగించి అభివృద్ధి సాదించాలన్నారు.

వీరికి మన సిబ్బంది భాద్యత తీసికొని అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమం లో గాడు వెంకట నారాయణ , నీలాపు సూర్యనారాయణ , డి.డి.కరుణాకర్ , ఏ డీ వెంకట రమణ, పశు వైద్యులు, గ్రామ కార్యదర్శి ప్రసాద్, గోపాలమిత్రలు మరియు సిబ్బంది పాల్గున్నారు.




**సుమారు రెండు రోజుల నుంచి పూర్ణ మార్కెట్ 35 వార్డ్ పరిధిలోయుజిడి పైప్ లైన్ లో స్టిల్ట్ చేరి పైప్ లైన్ బ్లాక్ అవటం జరిగినది కావున మెన్ హెూల్ పైకప్పులు కూడా తెరుచుకొని నీరు రోడ్డుపై చేరడం జరిగింది. సమస్యను వెంటనే స్థానిక ప్రజలందరూ స్థానిక ప్రజాప్రతినిధులు భాస్కర్ రావుకి తెలిపారు. తక్షణమే స్పందించిన మన ప్రజా ప్రతినిధి స్థానిక కార్పొరేటర్ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే పరిష్కారం చేసి ప్రజల మన్ననలు పొందారు. సదా మీ సేవలో మీ సోదరుడు మీ సేవకుడు విల్లూరి భాస్కరరావు 35వ వార్డు వైసీపీ కార్పొరేటర్**

# భారత రాష్ట్ర పతి అభ్యర్థి గా గిరిజన మహిళకు అవకాశం కల్పించిన బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపిన అనంతగిరి బీజేపీ నేతలు



అనంతగిరి (విజయభాను న్యూస్): 75 ఏళ్ల స్వాతంత్ర భారతం లో మొట్టమొదటి సారిగా దేశ అత్యున్నత రాష్ట్రపతి పీఠం మీద ఒక గిరిజన మహిళ కు అవకాశం కల్పించడం ఒక్క భారతీయ జనతా పార్టీ కి మాత్రమే సొంతం అని బీజేపీ అనంతగిరి మండల అధ్యక్షులు శెట్టి రాజు ఆనందం వ్యక్తం చేసారు,భారతీయ జనతా పార్టీ మరియు ఎన్డీయే రాష్ట్రపతి అభ్యర్థిగా శ్రీమతి ద్రౌపది ముర్మ గారిని ప్రకటించడం జరిగింది. ద్రౌపది ముర్మ ఒరిస్సా రాష్ట్రానికి చెందినవారు. ద్రౌపది ముర్మ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసియున్నారు

ద్రౌపది ముర్మ కౌన్సిలర్ గా మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఒరిస్సా బీజేపీ మహిళా అధ్యక్షురాలిగా ఎమ్మెల్యేగా రాష్ట్ర మంత్రిగా జార?ండ్ రాష్ట్రానికి పూర్తి కాలం గవర్నర్ గా పని చేయడం జరిగింది. ఉత్తమ ఎమ్మెల్యేగా కూడా అవార్డు తీసుకోవడం జరిగింది అని అన్నారు,

దేశంలో అత్యున్నత పదవి అయినటువంటి రాష్ట్రపతి పదవికి ఒక గిరిజన మహిళను ఎంపిక చేయడం భారతీయ జనతా పార్టీ నిమ్న వర్గాల పార్టీగా తన చిత్తశుద్ధిని నిరూపించుకుంది అని ఇంతకు పూర్వం రెండు సార్లు రాష్ట్రపతి ఎన్నిక అవకాశం వచ్చినప్పుడు ఒకసారి మైనార్టీకి అబ్దుల్ కలాం గారిని

రెండవ సారి ఒక దళిత వర్గానికి చెందిన న్యాయవాది రామ్ నాథ్ కోవింద్ గారిని ఎంపిక చేసి సమాజం పట్ల తన దృక్పథం స్పష్టం చేసింది.

దేశంలోని అన్ని పార్టీలు మైనారిటీ దళిత గిరిజన బహుజన వర్గాలను తమ కుటుంబ అధికారం కోసం వాడుకుంటుంటే పూర్తి నిబద్ధతతో అన్ని వర్గాలకు అధికారం అందించటమే లక్ష్యంగా పనిచేస్తుందని ఈ ఎంపికతో స్పష్టం అయిందని.అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తున్న ఏకైక పార్టీ బీజేపీ పార్టీ అని, ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, భారత ప్రధాని నరేంద్ర మోడీ గారికి గిరిజన ప్రాంత ప్రజలందర తరుపున హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు,

# వైభవంగా కలశ పునఃప్రతిష్ట కార్యక్రమం



అనకాపల్లి (విజయభాను న్యూస్) : పట్టణములో వేల్పుల వీధి ప్రసిద్ధి చెందిన శ్రీ కాశీవిశ్వేశ్వం స్వామి దేవ స్థానంలో గురు వారం కలశ పునర్ ప్రతిష్ట అత్యంత వైభవంగా జరిగింది, ఆలయ మండపంలో హెూమం కలశలకు క్షీరాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి, వంశపారంపర్య ధర్మకర్త లు తాటికొండ కామేశ్వరరావు (రాంబాబు), తాటికొండ చిన్న కామేశ్వరరావు, తాటికొండ జీవన్ దంపతులు, గాలి గోపురం పై ప్రతిష్టించారు, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఈఓ ఆదినారాయణ, ఆలయ అర్చకులు దొంతుగుర్తు బాబు, బొమ్మలు కోమలపల్లి విశ్వేశ్వర శర్మ, మంచిలింగ శర్మ,భక్తులు తదితరులు పాల్గొన్నారు తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# న్యూరోనేవిగేషన్ బ్రెయిన్ ట్యూమర్ శస్త్రచికిత్సలో మెరుగ్గైన ఫలితాల కోసం అధునాతన సాంకేతిక పరిష్కారం

విశాఖపట్నం(విజయభాను న్యూస్) : అధ్యయనాలు వెల్లడించే దాని ప్రకారం, నేవిగేషన్ సాంకేతికత బ్రెయిన్ సర్జరీకి పట్టే సమయం తగ్గిస్తుంది, గాయం ఇన్ఫెక్షన్కు గురయ్యే అవకాశాలను తగ్గించి, హాస్పిటల్లో ఉండాల్సిన సమయం కూడా తగ్గిస్తుంది. ఈ సాంకేతికత కారణంగా కణితి మిగిలి ఉండే పరిమాణం తగ్గుతుంది, తద్వారా సుదీర్ఘకాలం జీవించే అవకాశాలూ ఉన్నాయి. సమయానికి సమస్యను కనుగొనడం, తగిన చికిత్సనందించడం ద్వారా బ్రెయిన్ ట్యూమర్తో బా?ధపడుతున్న రోగులలో మెరుగైన ఫలితాలను సాధించవచ్చనే అంశం పట్ల అవగాహన మెరుగుపరచాల్సి ఉంది. దీని గురించి విశాఖపట్నంలోని అపెక్స్ అయాన్స్ (ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూరోసైన్సెస్) హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు లీడ్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ కె శ్రీధర్ మాట్లాడుతూ " కారులో జీపీఎస్ ఏ విధంగా అయితే పనిచేస్తుందో, అదే రీతిలో న్యూరో నేవిగేషన్ కెమెరాలు లేదా ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ ఫీల్డ్స్ను వాస్తవ సమయంలో ఇన్స్ట్రుమెంట్స్ ట్రాక్ చేయడం కోసం వినియోగిస్తుంది.

ఇది సర్జన్ ఖచ్చితమైన చర్యలను బ్రెయిన్ ట్యూమర్ సర్జరీలో వినియోగించేందుకు తోడ్పడుతుంది. నేవిగేషన్టెక్నాలజీ అత్యాధునిక కంప్యూటరైజ్డ్ వ్యవస్థలను శస్త్రచికిత్స ప్రణాళిక మరియు అమలులో వినియోగిస్తుంది. ఇది రోగి యొక్క శరీర నిర్మాణానికి సంబంధించి 3డీ విజువలైజేషన్ను అందిస్తుంది. అలాగే కణితిని సైతం చూపుతుంది.

దీని వల్ల ఈ ప్రక్రియ మరింత మృదువుగా మారడంతో పాటుగా మెదడులో మరే ఇతర విభాగమూ ప్రభావితం కాలేదనే భరోసా అందిస్తుంది" అని అన్నారు.

# అరకు అందాలు అద్భుతం

అరకులోయ : అరకులోయ అందాలు అద్భుతంగా ఉన్నాయని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీసభ్యులు కితాబు ఇచ్చారు. రకులోయ లోని గిరిజన మ్యూజియం, కాఫీ హౌస్, పద్మాపురం గార్డెన్స్ను తిలకించారు. గిరిజన సంస్కృతిని ప్రతిబింబించే విధంగా మ్యూజియం ఉందని కమిటీ చైర్మన్ సుశీల్కుమార్ మోడీ అభిప్రాయ పడ్డారు. కాఫీ రుచులను ఆస్వాదించారు. కమిటీ సభ్యులకు మ్యూజియం విశిష్టతను మేనేజర్ మురళి వివరించారు. గిరిజన ప్రాంతంలో వంద శాతం గిరిజనులకే ఉద్యోగ అవకాశాలు కల్పించే జీవో నంబరు-3ని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిటీ చైర్మన్కు మాజీ మంత్రి కిడారి శ్రావణ్కుమార్ కోరారు. ఈ మేరకు వారికి వినతి పత్రం అందించారు. బొర్రా గుహల సందర్శనవిశాఖపట్నం నుంచి కిరండోల్ రైలులో వచ్చిన కమిటీ సభ్యులు తొలుత బొర్రా గుహలను సందర్శించారు. గుహల అందాలు బాగున్నాయని, అయితే పర్యాటకుల రద్దీ దృష్ట్యా మరిన్ని సౌకర్యాలు కల్పించాలని, ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.

# ఎస్సి, ఎస్టి సంక్షేమ పథకాలను అమలుచేయాలి



విశాఖపట్నం : ప్రభుత్వం నిలిపివేసిన ఎస్సి, ఎస్టిల సంక్షేమ పథకాలను వెంటనే అమలుచేయాలని దళితసేన అధ్యక్షులు పాల్తేటి పెంటారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విశాఖ పౌర గ్రంథాలయంలో 'దళిత ఆదివాసీ హక్కుల సాధన' కోసం రాంబాబు అధ్యక్షతన బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చి 7 దశాబ్దాలు గడిచినా పేదలు నిరుపేదలుగా, ధనవంతులు మరింత ధనవంతులుగా మారుతున్నారన్నారు. పాలకులు, ప్రభుత్వాలు మారుతున్నా ఎస్సి, ఎస్టిలకు సంక్షేమ పథకాలు అందని ద్రాక్షగానే మిగిలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 90 శాతం దళిత ఆదివాసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం ఎస్సి, ఎస్టిలకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. సంక్షేమ రంగంపై ఆధారపడి జీవిస్తున్న ఎస్సి, ఎస్టిలకు 28 రకాల సంక్షేమ పథకాలను నిలుపుదల చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం అన్నారు. ఎస్సి, ఎస్టిలకు జరగుతున్న అన్యాయంపై పార్టీలు, మతాలు, కులాల కతీతంగా పోరాడి, రాజ్యాంగ హక్కుల సాధన కోసం ఉద్యమిం చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెజిహెచ్ మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ జి.అర్జున, బొడ్డు కల్యాణరావు, కొప్పల వెంకటరావు, కొత్తపల్లి వెంకటరమణ, ఈతలపాక సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# 30 నుంచి అమర్నాథ్ యాత్ర... పులకింపజేసే ప్రత్యేకతలివే





ఈ నెల(జూన్) 30 నుండి భక్తులు అమర్నాథ్ను దర్శించుకోనున్నారు. ఈ గుహలోనే శివుడు... పార్వతీదేవికి అమరత్వ రహస్యాన్ని చెప్పాడంటారు. ఈ ఏడాది అమర్నాథ్ యాత్ర ఆగస్టు 11 (రక్షా బంధన్) వరకు కొనసాగుతుంది. బాబా అమర్నాథ్ గుహ చరిత్ర వేల సంవత్సరాల నాటిది. గుహ లోపల, మంచుతో నిండిన నీటి బిందువులు నిరంతరంగా కారుతూ ఉంటాయి. ఈ చుక్కల ఆధారంగా దాదాపు 10-12 అడుగుల ఎత్తులో మంచు శివలింగం ఏర్పడుతుంది. అమర్నాథ్ శివలింగం ఎత్తు పెరగడం, తగ్గడం అనేది చంద్రునితో ముడిపడివుంటుంది. పౌర్ణమి నాడు, శివలింగం పూర్తి పరిమాణంలో ఉంటుంది. అమావాస్య రోజున శివలింగం పరిమాణం కొద్దిగా తక్కువగా ఉంటుంది. అమర్నాథ్ గుహ శ్రీనగర్కు దాదాపు 145 కి.మీ. దూరంలో ఉంది. ఈ గుహ సముద్ర మట్టానికి దాదాపు 13 వేల అడుగుల ఎత్తులో హిమాలయాల మీద ఉంది. శివలింగం సహజంగా గుహలో ఏర్పడింది. శివలింగంతో పాటు గణేశుడు, పార్వతి, భైరవ్ మహారాజ్ విగ్రహాలు కనిపిస్తాయి. అమర్నాథ్ యాత్ర రెండు మార్గాల్లో సాగుతుంది. ఒక మార్గం పహల్గామ్ మీదుగా, మరొక మార్గం సోన్మార్గ్ బల్తాల్ మీదుగా సాగుతుంది.

ఈ ప్రయాణం కోసం ముందుగా పహల్గాం లేదా బల్తాల్ చేరుకోవాలి. దీని తర్వాత వాకింగ్ టూర్ ఉంటుంది. పహల్గాం నుండి అమర్నాథ్కి దూరం దాదాపు 28 కి.మీ. అయితే ఈ మార్గం కొంచెం సౌకర్యవంతంగా ఉంటుంది. బల్తాల్ నుండి అమర్నాథ్కు దాదాపు 14 కి.మీ దూరం ఉంటుంది, అయితే ఇది కొంచెం ఇబ్బందికరంగా ఉండే మార్గం. అమర్నాథ్ గుహకు సంబంధించిన కథనం ప్రకారం పార్వతీ దేవి శివుని నుండి అమరత్వ రహస్యాన్ని తెలుసుకోవాలనుకుంది. పరమశివుడు పార్వతిని అమర కథను చెప్పడానికి తీసుకువెళుతున్నప్పుడు అనంతనాగ్లో తన వద్ద నున్న అనంతమైన సర్పాలను విడిచిపెట్టాడు. చందన్వాడిలో నుదుటిపై ఉన్న గంధాన్ని తొలగించాడు. మెడలోని శేషనాగును శేష్నాగ్ అనే ప్రదేశంలో వదిలేశారు. ఈ ప్రదేశాలన్నీ ఇప్పటికీ అమర్నాథ్ యాత్రకు వెళ్లే మార్గంలో కనిపిస్తాయి. అమర్నాథ్ గుహలోనే శివుడు అమ్మవారికి అమరత్వ రహస్యాన్ని తెలిపాడు. ఈ రహస్యాన్ని ఒక పావురం కూడా విన్నదని చెబుతారు. ఈ గుహను మొదటగా ఒక గొర్రెల కాపరి చూశాడంటారు. గుహ చరిత్ర వేల సంవత్సరాల నాటిది.

# దిల్లీ డిప్యూటీ సీఎంకు షాక్.. రూ.100 కోట్ల పరువు నష్టం దావా



గుహవాటి: ఆప్ నేత, దిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోదియాకు గట్టి షాక్ తగిలింది. అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ భార్య రినికి భుయాన్‌పై అవినీతి ఆరోపణలు చేసినందుకుగాను ఆయనపై రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేశారు. హిమంత ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఆయన భార్యకు పీపీఈ కిట్ల కాంట్రాక్టులు కేటాయించి కుంభకోణానికి పాల్పడ్డారని మనీశ్ సిసోదియా ఇటీవల ఆరోపించారు. ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ సిసోదియాపై రినికి భుయాన్ గువాహటి సివిల్ జడ్జ్ కోర్టులో పరువు నష్టం దావా వేశారు. "హిమంత దంపతుల పేర్లను అనవసరంగా అవినీతిలోకి లాగారు. పీపీఈ కిట్లకు సంబంధించి రినికి భుయాన్ ఎలాంటి టెండరూ దాఖలు చేయలేదు. సిసోదియా చేసిన ఆరోపణల్లో ఎలాంటి వాస్తవమూ లేదు. అందుకోసమే ఆయనపై పరువు నష్టం దావా వేశాం" అని రినికి భుయాన్ తరపు న్యాయవాది ఓ వార్త సంస్థకు తెలిపారు. దేశంలో కొవిడ్ మహమ్మారి వ్యాప్తి చెందుతున్న సమయంలో మార్కెట్ రేటు కంటే అధిక ధరలకు పీపీఈ కిట్లను సరఫరా చేసేందుకు అసోం ప్రభుత్వం రినికి భుయాన్ శర్మకు చెందిన కంపెనీలకు కాంట్రాక్టులు ఇచ్చిందని మనీష్ సిసోదియా ఇటీవల ఓ ప్రెస్‌మీట్‌లో ఆరోపణలు చేశారు.

# నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలి...

## ప్రజా ఆరోగ్య విభాగము అధికారులతో నగర మేయర్ సమీక్ష



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగానిర్వహించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆమె ఛాంబర్లో అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్-ఎల్ జి శాస్త్రి, ఎఎంఓహెచ్ లు, శానిటరీ సూపర్వైజర్ల తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో 98 వార్డులలో పారిశుధ్యం పట్ల శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ముఖ్యంగా గెడ్డలను శుభ్ర పరచాలని, గెడ్డలు శుభ్రపరచనియడల కాలువలలోని వ్యర్థాలు, గెడ్డలో చేరి అవి పొంగి సమీప పల్లపు ప్రాంతాలు ముంపునకు గురవుతాయని తెలిపారు. ప్రతి ఇంటి నుండి రోజు చెత్త సేకరణ పక్కాగా జరగాలని, తడి-పొడి చెత్తను వేరు వేరుగా తీసుకోవాలని, చెత్త తరలించే వాహనాలు పిన్ పాయింట్ వారిగా నిర్ణయించిన సమయానికి వెళ్లి చెత్తను తరలించాలని, వ్యర్థాలు తొలగింపులో అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, జివిఎంసికి ఎంతో పెద్ద యంత్రాంగం ఉందని, ఫిర్యాదులు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు పిన్ పాయింట్ వారిగా పారిశుధ్ద్య కార్మికులను సర్దుబాటు చేసి ఎవరికి నిర్దేశించిన పనికి వారిని కేటాయించి రోడ్లు, కాలువలు శుభ్రపరచాలని ఆదేశించారు. నగరంలో కుక్కలు, పందులు, పశువులు సంచారంపై కూడా అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని ప్రధాన మార్గాలలో పశుసంచారం లేకుండా చూడాలని, వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని, అలాగే పందుల సంచారాన్ని అరికట్టాలని అధికారులను ఆదేశించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, కాలువలలో దోమల నియంత్రణకు మందులు పిచికారీ, ఫాగింగ్ తదితర చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

అనంతరం నగరంలో ప్లాస్టిక్ పై నిషేధం అమలు చేస్తున్నందున అందుకు ప్రతి ఒక్క అధికారి, శానిటరీ ఇన్స్పెక్టర్, కార్యదర్శులు వారి వారి పరిధిలో ఉన్న వ్యాపారస్తులు, దుకాణదారులకు అవగాహన కల్పించి ప్లాస్టిక్ వాడకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా వస్త్ర, నార, కాగితపు సంచులను ఉపయోగించే విధంగా ప్రజలకు తెలియపరచాలని అధికారులకు సూచించారు. ప్లాస్టిక్ వలన మానవ మనుగడకు, పశు పక్ష్యాదులకు, జల జీవరాసులకు కలిగే నష్టాన్ని ప్రజలకు వివరించి ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేసి మన విశాఖ నగరాన్ని దేశంలోనే ఆదర్శ నగరంగా నిలిపేందుకు కృషి చేయాలన్నారు.

# కృత్రిమమేధపై గీతం ఎఫ్.డి.పి ప్రారంభం




సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : సమాచార సాంకేతిక రంగంలో కృత్రిమమేధ మరియు మెషిన్ లెర్నింగ్ ప్రయోజనాలపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, ఎన్.ఐ.టి వరంగల్ లోని ఎలక్ట్రానిక్స్ అండ్ ఐసిటి అకాడమితో కలసి వారం రోజుల పాటు నిర్వహిస్తున్న అధ్యాపక శిక్షణ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. గీతం స్కూల్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ సి.విజయశేఖర్ ఆన్‌లైన్ ఎఫ్‌డిపి శిక్షణ కార్యక్రమాలను ప్రారంభిస్తు రోజువారి జీవితంలో వివిధ రంగాలలో కృత్రిమ మేధ మరియు మెషన్ లెర్నింగ్‌కు ప్రాధాన్యత పెరుగుతోందన్నారు. వైద్య రంగంలో ముఖ్యంగా ఎక్స్‌రే, రేడియాలజీ తదితర మెడికల్ రిపోర్టులను విశ్లేషించడానికి సహితం కృత్రిమ మేధ ఉపయోగించడం ద్వారా ఖచ్చితమైన ఫలితాలు గుర్తిస్తున్నారని తెలిపారు. గీతం ఇఇసిఇ విభాగం అధిపతి జే.బి.సెవెన్త్‌లైన్ మాట్లాడుతూ కృత్రిమ మేధతో పారిశ్రామిక రంగంతో పాటు మానవ జీవితం ప్రభావితం అవుతుందని పేర్కొన్నారు. ఈ తరహ ఎఫ్‌డిపి కార్యక్రమాల ద్వారా పరిశోధకులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. కమ్యూనికేషన్ రంగం మరియు సిగ్నల్ ప్రాసెసింగ్ పరిజ్ఞానంలో కృత్రిమ మేధ, మిషన్ లెర్నింగ్ ఉపయోగించడం రానున్న సంవత్సరాలలో నూతన ఆవిష్కరణలకు దారితీస్తుందన్నారు. ఎన్‌ఐటి వరంగల్ పరిశోధకులు డాక్టర్ మహ్మద్ ఫరూఖ్ హష్మి మాట్లాడుతూ బయోమెడికల్ ఇమేజింగ్, కంప్యూటర్ విజన్ తదితర అంశాలపై జూన్ 30వ తేదీ వరకు నిపుణుల పర్యవేక్షణలో అవగాహన కల్పిస్తామన్నారు. ఎఫ్‌డిపి కార్యక్రమ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ వి.బి.ఎస్.శ్రీలత ఇందిరాదత్, డాక్టర్ సి.హెచ్. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేసే అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, పరిశ్రమలలో నిపుణులు ఈ శిక్షణకు హాజరవుతున్నారని తెలిపారు.

# జనం తరిమినా.. కుట్రలు మానని బాబు

**- అవకాశవాది బాబు ఏ గట్టునున్నాడో**

**- వెంకయ్యనాయుడిని రాష్ట్రపతి చెయ్యాలన్న టీడీపీ డిమాండ్ కు అర్థమేమిటి**

**- తప్పుడు కథనాలతో దేశ సార్వభౌమత్వానికి భంగం**

**- ప్రెస్ కౌన్సిల్ కు విశిష్ట అధికారాలు తెచ్చేందుకు పార్లమెంటులో బిల్లు తెస్తా**

**- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి**



విశాఖపట్నం (విజయభాను న్యూస్): తమ వాడేనన్న ఒకే ఒక్క కారణంతో ఎల్లో మీడియా భుజాన ఎత్తుకున్న పుణ్యమా అని చంద్రబాబు ఇన్నాళ్లు నెట్టుకొచ్చాడని, ప్రస్తుతం పరిస్థితి మారిందని, సోషల్ మీడియా చైతన్యం తో బాబు అసలు రంగు బయట పడిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. జనం తరిమినా సిగ్గురాలేదని, కుట్రలకు తెగబడుతూనే ఉన్నాడని మండి పడ్డారు. ఆ గట్టునా కనిపించట్లేదు, ఈ గట్టున కూడా లేడు, అప్పట్లో చక్రాలు తిప్పిన అవకాశవాది ఏం చేస్తున్నాడా అని 5 కోట్ల మంది ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారని అన్నారు. కరకట్ట అక్రమ కొంపలో తుప్పు, పప్పు (చంద్రబాబు, లోకేష్)లు విరిగిన సైకిల్ చక్రాలు ముందేసుకుని శోకాలు పెడుతున్నారా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారని ఏద్దేవా చేసారు. వెంకయ్య నాయుడుకి రాష్ట్రపతి పదవి ఇవ్వాలని ఏపీలో ఉన్న బీజేపీ నేతలు కాకుండా టిడిపి నాయకులు మాత్రమే మాట్లాడుతున్నారంటే, దీని భావమేంటో ఆ దేవుడికే తెలియాలని అన్నారు. ఏబీఎన్ తెలుగు టీవీ మరియు టీవీ 5 న్యూస్ నౌ ఛానళ్ల జర్నలిజం యొక్క నైతిక సూత్రాలను మర్చిపోయి తప్పుడు కథనాలు ప్రసారం చేస్తున్నాయని మండిపడ్డారు. .దక్షిణ భారత రాష్ట్రాల వారు ప్రత్యేక దేశాన్ని డిమాండ్ చేస్తున్నారంటూ ప్రసారం చేసిన విద్వేషపూరిత వార్తలు తప్పుడు కథనాలని, ఇటువంటి చర్యలు దేశ ద్రోహానికి సమానమని మండిపడ్డారు. వెంకయ్యనాయుడుకి రాష్ట్రపతి పదవిని నిరాకరించడం కారణంగా ప్రత్యేక దేశం డిమాండ్ తలెత్తే స్థాయికి కూడా ఈ ఛానళ్లవారు వెళ్లారని, ఈ ఛానళ్ల జర్నలిస్టులు, ఎడిటర్లు జాతీయవాదానికి వ్యతిరేకులని, భారతదేశ సార్వభౌమత్వాన్ని అస్థిర పరిచేందుకు ప్రయత్నించిచిన దేశ వ్యతిరేకులని ఆగ్రహం వ్యక్తం చేసారు. సమాజంలోని ఇటువంటి విద్వేషపూరిత కథనాల ప్రసారాలకు వ్యతిరేకంగా వ్యవహరించేందుకు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు అధికారాలు ఇచ్చేలా తాను ఈ పార్లమెంట్ సమావేశాల్లో బిల్లును తీసుకువస్తానని స్పష్టం చేసారు.

# ఏయూలో 72 ఎకరాల్లో బుష్ క్లీనింగ్ పూర్తి

## ఏయూ ఒలింపిక్ క్రీడా మైదానంగా పేరు

## ఒలెంపిక్ రన్‌లో ప్రకటించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి




ఆంధ్రవిశ్వవిద్యాలయం : అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా విశాఖ ది ఒలింపిక్ అసోసియేషన్, ఆంధ్ర విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ బోర్డు సంయుక్తంగా గురువారం ఉదయం వైఎంసీఏ బీచ్ రోడ్డు వద్ద ఒలింపిక్ రన్ అట్టహాసంగా జరిగింది ఈ సందర్భంగా ఏయూ వీసీ పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ఒలింపిక్ రన్ ప్రారంభించారు. ఈ రన్ జి.వి.ఎంజీ ఆక్వా కాంప్లెక్స్ వరకూ జరిగింది. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో వీసీ ఆచార్య పివీజీడి ప్రసాదరెడ్డి మాట్లాడుతూ ఇటీవల ఆంధ్రా యూనివర్సిటీ మద్దిల పాలెం ఇంజినీరింగ్ హాస్టళ్ల సమీపంలో ముల్లపొదలతో, కంపోస్ట్‌తో నిండిపోయిన 72 ఎకరాల స్థలాన్ని దాతల సహకారంతో బాగుచేయడం జరిగిందని వీసీ తెలిపారు. ఈ స్థలం క్రీడాకారులకు అందుబాటులో ఉండే విధంగా ఏయూ ఒలింపిక్ క్రీడా మైదానంగా పేరు పెట్టేందుకు నిర్ణయించామని తెలిపారు. అలాగే ఒలింపిక్ భవనం నిర్మాణం గురించి అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు. అనంతరం ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రశన్న కుమార్ మాట్లాడుతూ ప్రతి ఏడాది క్రమం తప్పకుండా ఒలింపిక్ రన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎంఎల్‌ఎ గణబాబు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో ఒలింపిక్ భవనం ఉండేదని, రాష్ట్రం విడిపోయిన తరువాత ఆ భవనం తెలంగాణా రాష్ట్రంలో ఉండిపోయిందన్నారు. మన రాష్ట్రంలో ఒలింపిక్ భవనం ఏర్పాటుకు విశాఖ అనువైన ప్రాంతమని, ఇందుకు ఏయూలో స్థలం కేటాయించాలని కోరారు. ఒలింపిక్ భవనం ఉంటే రెగ్యులర్‌గా క్రీడలు నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం ఏయూ వీసీ చేతుల మీదుగా వెయిట్ లిఫ్టింగ్ ఇంటర్‌నేషనల్ రిఫరీ డాక్టర్ కె. సూర్యనారాయణ, హ్యాండ్‌బాల్ కోచ్ ఎస్.అప్పారావు, అథలటిక్ కోచ్




# ఆర్థిక ఇబ్బందుల వల్లే 'దుల్హన్' నిలిపివేత : హైకోర్టుకు తెలిపిన ఏపీ సర్కారు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ముస్లిం మైనారిటీ యువతులకు వివాహం సందర్భంగా ఆర్థిక సాయం అందించేందుకు ఉద్దేశించిన దుల్హన్ పథకాన్ని నిలిపివేసినట్లు హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఈ పథకం ప్రస్తుతం అమలులో లేదని పేర్కొంది. తెదేపా హయాంలో దుల్హన్ పథకం కింద పేద ముస్లిం మహిళల వివాహానికి ప్రభుత్వం రూ.50 వేలు అందజేసింది. ఈ పథకం నిలిపివేయడాన్ని సవాల్ చేస్తూ మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు షారూఖ్ షిబ్లి హైకోర్టులో ప్రజాప్రయోజన వాజ్యం దాఖలు చేశారు.

దీనిపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపిస్తూ... ఆర్థిక ఇబ్బందుల వల్లే ప్రభుత్వం పథకం అమలు చేయలేకపోతుందని కోర్టుకు తెలిపారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com